# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 21 మే, 2025 | సంపుటి : 04 / సంచిక : 109/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ప్రధాని మోదీ కీలక సమీక్ష..



## చురుగ్గా కదులుతున్న రుతుపవనాలు..

### దేశ వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు!

రానున్న రోజుల్లో దేశ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతుండడంతో దేశంలోని పలు రాష్ట్రాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలుస్తోంది. మరో రెండు మూడు రోజుల్లో నైరుతు రుతుపవణాలు తీరాన్ని తాకనున్నట్టు ఐఎండీ పేర్కొంది.

ఇప్పటికే అండమాన్ నికోబార్ దీవులను తాకిన నైరుతి రుతుపవనాలు.. దక్షిణ, మధ్య, ఈశాన్య బంగాళాఖాతంలో విస్తరించినట్టు తెలుస్తోంది. దీంతో ఆయా ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. అయితే చురుగ్గా కదులుతున్న ఈ నైరుతి రుతుపవనాలు రెండు మూడు రోజుల్లో కేరళ తీరాన్ని తాకనున్నట్టు ఐఎండీ స్పష్టం చేసింది. దీంతో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది.

**భారీ నుంచి అతి భారీ వర్షాలు..** ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో రానున్న రోజుల్లో కోస్తా కర్ణాటక, కేరళ, మాహే, దక్షిణ ఒడిశా, కర్ణాటకలో కొన్ని చోట్ల అతి భారీ వర్షాలు, కొన్ని ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాలు సంభవించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్, అస్సాం, మేఘాలయ, కొంకణ్, గోవా, పశ్చిమ బెంగాల్, సిక్కిం, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లో కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించింది. అరుణాచల్ ప్రదేశ్, బిహార్, ఝూర?ండ్, మధ్య మహారాష్ట్ర, నాగాలాండ్, మణిపూర్,

..2వ పేజీలో



## తిరుమలలో యాంటీ డ్రోన్ టెక్నాలజీ..

### తితిదే కీలక నిర్ణయాలివే..

**తిరుమల:** తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన సమావేశమైన ధర్మకర్తల మండలి పలు కీలక నిర్ణతీసుకుంది. సమావేశం అనంతరం ధర్మకర్త మండలి నిర్ణయాలను ఈవో శ్యామలరావు మీడియాకు వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు తిరుమల కొండల్లో ఉన్న పచ్చదనాన్ని అటవీశాఖ ద్వారా 68.14 శాతం నుంచి 80శాతానికి పెంచేందుకు నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. అటవీ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు తితిదే రూ.4 కోట్లు ఇచ్చేందుకు పాలకమండలి ఆమోదం తెలిపిందన్నారు. తితిదే ఉప ఆలయాల సమగ్ర అభివృద్ధికి కమిటీ ఏర్పాటు తిరుమలలో 42 వీఐపీ అతిథి గృహాలు ఆధ్యాత్మిక పేర్లు మార్చారు. రెండు అతిథిగృహాల పేర్లు మార్చలేదు.. వాటికి తితిదేనే పేర్లు మార్చనుంది ఆకాశగంగ, పాపవినాశం, కాలికనడక మార్గాల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు కమిటీ స్విమ్స్ ఆసుపత్రిలో

..2వ పేజీలో

# రేషన్ స్థానంలో నగదు... బదిలీ..!!


## మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చ

### విశాఖ డిప్యూటీ మేయర్‌తో పాటు పలు చోట్ల ఛైర్మన్, ఉప ఛైర్మన్ ఎన్నిక వాయిదా సరికాదు

- ఇన్‌ఛార్జి మంత్రులు ఇలాంటివి జరగకుండా బాధ్యత తీసుకోవాలి
- బియ్యం ఇచ్చే రోజు తప్ప రేషన్ వాహనాల వల్ల ఉపయోగం లేదు..
- వికలాంగులు, వృద్ధులకు ఇళ్ల వద్దే రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి
- మిగిలిన వారికి రేషన్ దుకాణాల ద్వారానే ఇకపై బియ్యం పంపిణీ చేయాలి
- వాహనాల ద్వారా రేషన్ సరఫరా వల్ల స్మగ్లింగ్‌కు
- అవకాశం ఇస్తూ పథకం దుర్వినియోగం జరుగుతోంది
- దుకాణంలో ఎప్పుడు కావాలంటే అప్పుడు రేషన్ తీసుకునే అవకాశం ఉంటుంది
- రేషన్ స్థానంలో నగదు బదిలీ ప్రవేశ పెడితే ఎలా ఉంటుందనే దానిపై చర్చించారు
- పొగాకు రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం
- అవసరమైతే ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలి
- టెంపుల్ టూరిజంలో భాగంగా శ్రీశైలం అభివృద్ధిపై మంత్రులతో సమాలోచనలు

**అమరావతి:** విశాఖ డిప్యూటీ మేయర్‌తో పాటు పలు చోట్ల ఛైర్మన్, ఉప ఛైర్మన్ ఎన్నిక వాయిదా సరికాదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులు ఇలాంటివి జరగకుండా బాధ్యత తీసుకోవాలని సూచించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం తాజా రాజకీయ అంశాలపై మంత్రులతో చంద్రబాబు చర్చించారు. బియ్యం ఇచ్చే రోజు తప్ప రేషన్ వాహనాల వల్ల ఉపయోగం లేదని మంత్రులు అభిప్రాయపడ్డారు. వికలాంగులు, వృద్ధులకు ఇళ్ల వద్దే రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. మిగిలిన వారికి రేషన్ దుకాణాల ద్వారానే ఇకపై బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. వాహనాల ద్వారా రేషన్ సరఫరా వల్ల స్మగ్లింగ్‌కు అవకాశం ఇస్తూ పథకం దుర్వినియోగం జరుగుతోందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దుకాణంలో ఎప్పుడు కావాలంటే అప్పుడు రేషన్ తీసుకునే అవకాశం ఉంటుందని మంత్రులు తెలిపారు. రేషన్


..2వ పేజీలో



## ఏపీఐఐసీకి 615 ఎకరాల కేటాయింపు..

### ఏపీ కేబినెట్ నిర్ణయం

**అమరావతి:** ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ముగిసింది. సమావేశంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలను సమాచార శాఖమంత్రి కొలుసు పార్థ సారధి మీడియాకు వివరించారు. సౌర విద్యుత్, పవన విద్యుత్ ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం. త్వరలోనే విద్యుత్ ఇంధన వనరుల కేంద్రంగా మారనున్న అనంతపురం వివిధ పర్యాటక ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం.. టూరిజం పాలసీకి అనుగుణంగానే వీరికి ప్రోత్సాహకాలు డైకిన్ ఏసీ తయారీ సంస్థకు శ్రీసిటీలో విస్తరణకు అనుమతి ప్రాజెక్టు వయబిలిటి దృష్టిలో ఉంచుకొని తిరిగి 500 ఎకరాలు కేటాయింపు అమరావతిలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా న్యాయ విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం. 20 శాతం సీట్లు ఏపీ విద్యార్థులకు కేటాయించేలా రిజర్వేషన్ అంబేద్కర్ ఓపెన్




యూనివర్సిటీని ఏలూరు వద్ద ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రాన్ని రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం 2,260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామకం కోసం చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం ఏపీ రిజిస్ట్రేషన్ చట్టం 22ఏ నిషేధ జాబితాలోని ఆస్తుల అక్రమ రిజిస్ట్రేషన్ల రద్దుతో పాటు ఫీజు మినహాయింపునకు కేబినెట్ ఆమోదం కడప జిల్లాలో అదానీ గ్రీన్ ఎనర్జీ కి 1000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ సత్యసాయి జిల్లాలో అదానీ గ్రీన్ ఎనర్జీ 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు భూ కేటాయింపు చేసేందుకు ఆమోదం నెల్లూరు జిల్లా ముత్తుకూరులో 615 ఎకరాల భూమి పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఏపీఐఐసీకి ఉచితంగా బదలాయించేందుకు అంగీకారం రాజకీయ కక్షతో హత్యకు గురైన తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం చిత్తూరు జిల్లా పలమనేరు

..2వ పేజీలో

## జూన్ 1 నుంచి చౌకధర దుకాణాల్లోనే రేషన్..!!

### వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే..

**అమరావతి:** జూన్ ఒకటో తేదీ నుంచి చౌకధర దుకాణాల ద్వారానే రేషన్ సరఫరా చేస్తామని, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు డోర్ డెలివరీ చేస్తాని ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంత్రివర్గ సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారధితో కలిసి నాదెండ్ల మనోహర్ మీడియాకు వెల్లడించారు. “29వేల చౌక దుకాణాల ద్వారా గతంలో బియ్యం సహా ఇతర సరకుల సరఫరా జరిగేది. గత వైకాపా ప్రభుత్వం ఎండీయూల పేరిట ఈ వ్యవస్థను నాశనం చేసింది. 9,260 మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్‌ల కోసం రూ.1860 కోట్లు వృథా చేశారు. లబ్ధిదారులు తమ ఇబ్బందులను ఎవరికీ చెప్పుకోలేక పోయారు. 30శాతం మందికి రేషన్ అందడం లేదని ఐవీఆర్ఎస్ సర్వేలో తేలింది. రేషన్ సరఫరాకు వాహనాలు వచ్చాక జవాబుదారీ తనం లేదు, సరకులు ఎటు వెళ్తున్నాయో తెలియదు. వందల సంఖ్యలో క్రిమినల్ కేసులు ఈ వాహనాల



ఆపరేటర్‌లపై నమోదయ్యాయి. బియ్యం అక్రమ రవాణా కోసం ఓ గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసుకున్నారు. 29వేల దుకాణాలకు 9వేల వాహనాలు సరిపోతాయా? దొంగలెక్కలు చూపి బియ్యం దారి మళ్లించారు. ఒక్కో వాహనానికి నెలకు రూ.27వేలు చొప్పున పౌరసరఫరాలశాఖ చెల్లిస్తోంది. చాలా అంశాలు పరిశీలించి వీటిని రద్దు చేయాలని నిర్ణయించాం. చౌక దుకాణాలు ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయి. జూన్ 1 నుంచి చౌక దుకాణాల ద్వారా మాత్రమే రేషన్ సరఫరా అవుతుంది. 9,260 వాహనాలు ఉచితంగా ఆయా లబ్ధిదారులకు బదలాయించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది” అని నాదెండ్ల మనోహర్ వివరించారు

సూర్య
బుధవారం 21 మే, 2025

# ట్రెండ్ సెట్ అంతే.. ఆడబిడ్డల ఆత్మీయ సమ్మేళనం.. ఇదో అద్భుతం..

**పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మనం ఇప్పటివరకు చూశాం. చిన్నప్పుడు స్కూళ్లలో కలిసి చదువుకున్న పిల్లలు.. ఉన్నత చదువులు అయ్యి.. స్థిరపడ్డాక ఇలా సమ్మేళనాలు నిర్వహిస్తూ ఉంటారు. అయితే.. ఆడబిడ్డల ఆత్మీయ సమ్మేళనం గురించి మీరెప్పుడైనా విన్నారా..? ఆ డీటేల్స్ మీ ముందుకు తీసుకొచ్చాం..**

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.. ఇలాంటి కలయిక సర్వసాధారణం.. ఒకే బడిలో 10వరకు చదువుకున్న విద్యార్థులు కొన్నేళ్ల తరువాత తిరిగి మళ్లీ కలుసుకుని జరుపుకునే గొప్ప వేడుక.. అపూర్వ కలయిక. అదో అద్భుత ఘట్టమనే చెప్పాలి. ఎందుకంటే.. ఏమీ తెలియని పసితనంతో పదేళ్లపాటు కలిసి చదువుకున్న పిల్లలంతా తిరిగి పెద్ద వయసులో కలుసుకున్న ఆ క్షణాలు ఊహకందని ఆనందనిస్తుంటాయి. చిన్నతనంలో వారు చేసిన అల్లరి, ఆటపాటలు నెమరు వేసుకుంటూ ఆనాటి ఆనంద క్షణాలను గుర్తు చేసుకుంటూ ఉంటారు. అయితే, మీరు ఎప్పుడైనా ఆడబిడ్డల ఆత్మీయ సమ్మేళనం అనే మాట విన్నారా%ొ%? కానీ, కొత్తగా అలాంటి ఒక వినూత్న సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు మన కొల్లూరు ఆడిబిడ్డలు. అవును మీరు మీరు విన్నది నిజమే.. యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో ఆడబిడ్డలు జరుపుకున్న ఓ వేడుక ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షించింది. ఒకే ఊరిలో



పుట్టి పెరిగిన ఆడపిల్లలంతా ఒక చోట చేరి జరుపుకున్న సంబరం ఆ ఊరందరినీ ఆశ్చర్యపోయేలా చేసింది. ఆడపడచులంతా కలిసి వదినా మరదళ్లకు దావత్ ఇచ్చారు. వదినలు, మరదళ్లు అంతా కలిసి ఆడిపాడారు. అల్లరి చేశారు. ఇదంతా చూస్తున్న కన్నవారు కళ్లనిండా నీళ్లతో అలా నిలబడి చూస్తుండిపోయారు. ఒకే ఊరిలో పుట్టిపెరిగారు. చిన్నతనంలో కలిసి ఆడుకున్న వాళ్లంతా పెద్దై అత్తవారి ఇళ్లకు వెళ్లిపోయారు.. పెళ్లి తర్వాత పిల్లలు, సంసారం, బాధ్యతలు అంటూ పీకలదాకా బిజీ, ఒత్తిడితో ఆ ఆడబిడ్డలంతా సంతోషంగా ఒక్కచోట చేరి ఆడిపాడారు. ఎన్నో ఏళ్ల తరువాత ఒకచోట కలిసిన వారంతా తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంబరపడ్డారు.. ఇన్నాళ్లకు కలిసి ఆనందంలో అందరి కళ్లు ఆనంద బాష్పలతో నిండిపోయాయి.

## రేషన్ స్థానంలో నగదు బదిలీ..

**(మొదటిపేజి తరువాయి)** స్థానంలో నగదు బదిలీ ప్రవేశ పెడితే ఎలా ఉంటుందనే దానిపై చర్చించారు. పొగాకు రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా శ్రీశైలం అభివృద్ధిపై మంత్రులతో సమాలోచనలు జరిపారు

## ఏపీఐఐసీకి 615 ఎకరాల కేటాయింపు..

**(మొదటిపేజి తరువాయి)**

రెవెన్యూ డివిజన్ నుంచి కొన్ని మండలాలు అన్నమయ్య జిల్లాలో కలిపేందుకు కేబినెట్ ఆమోదం అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ప్రాజక్టు కోసం ఐబీఎం, టీసీఎస్‌లతో ఏపీ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలకు కేబినెట్ ఆమోదం రవాణా వాహనాలకు గ్రీన్ ట్యాక్స్ తగ్గించేందుకు ఏపీ మోటారు వాహనాల చట్ట సవరణకు కేబినెట్ ఆమోదం

## చురుగ్గా కదులుతున్న రుతుపవనాలు..

**(మొదటిపేజి తరువాయి)** మిజోరాం, త్రిపురాలో ఒక్కో చోట భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. తూర్పు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో ఒక్కో చోట వడగండ్లతో కూడిన ఉరుములు సంభవించే అవకాశం తెలిపింది ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు బిహార్, ఝార?ండ్, గోవా, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడ, పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తూర్పు రాజస్థాన్, గుజరాత్, ఒడిశా కర్ణాటక, ఉత్తరప్రదేశ్, పశ్చిమ మధ్యప్రదేశ్‌లో ఒక్కో చోట మెరుపులు, ఈదురు గాలులతో కూడిన ఉరుములు సంభవించే అవకాశం ఉందని ఐఎండీ స్పష్టం చేసింది.

## అలా అయితే కోర్టులు జోక్యం చేసుకోవు!

**వక్ఫ్ సవరణ చట్టంపై విచారణ.. సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు**

వక్ఫ్ (సవరణ) చట్టం రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించింది. వక్ఫ్ సవరణ చట్టం 2025ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లు ఆ చట్టంపై మధ్యంతర స్టే విధించాలని కోరాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కోర్టులో దాఖలు చేసిన సమాధానంలో మధ్యంతర నిషేధాన్ని వ్యతిరేకించడం ద్వారా ఈ చట్టాన్ని సమర్థించింది. వక్ఫ్ సవరణ చట్టం 2025పై మధ్యంతర స్టే కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ ప్రారంభమైంది. పార్లమెంట్ ఆమోదించిన చట్టాలు రాజ్యాంగబద్ధమైనవిగా భావించబడతాయి. స్పష్టమైన, తీవ్రమైన సమస్య ఉంటే తప్ప కోర్టులు జోక్యం చేసుకోలేవని భారత ప్రధాన న్యాయమూర్తి అన్నారు. వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్ బోర్డులకు వినియోగదారులు ముస్లిమేతరులను నామినేట్ చేయడం, ప్రభుత్వ భూమిని వక్ఫ్ ఆస్తిగా గుర్తించడం వంటి మూడు ముఖ్యమైన అంశాలను సుప్రీంకోర్టు గతంలో గుర్తించింది. కేసు పరిష్కారం అయ్యే వరకు ఈ విషయాలతో ముందుకు సాగబోమని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. వక్ఫ్ సవరణ చట్టంపై మధ్యంతర స్టే కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ ప్రారంభమైంది. ఈరోజు మధ్యంతర ఉత్తర్వుల అంశంపై పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదించడం ప్రారంభించారు. కానీ దీనికి ముందు కేంద్ర ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలియజేశారు, మధ్యంతర ఉత్తర్వుకు సంబంధించి కోర్టు 3 విషయాలను నిర్ణయించిందని, ఆ 3 అంశాలపై కేంద్ర ప్రభుత్వం తన సమాధానాన్ని దాఖలు చేసిందని తెలియజేశారు. వక్ఫ్ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ ముస్లింల తరపున హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఈ చట్టాన్ని వ్యతిరేకించారు. "ఈ చట్టం వక్ఫ్ రక్షణ కోసం అని చెబుతున్నారు, కానీ దాని ఉద్దేశ్యం వక్ఫ్‌ను స్వాధీనం చేసుకోవడమే" అని సిబల్ వాదించారు. వక్ఫ్ ఆస్తులను ఎలాంటి ప్రక్రియ లేకుండానే స్వాధీనం చేసుకునే విధంగా చట్టం రూపొందించబడిందని ఆయన అన్నారు. కపిల్ సిబల్ చట్టంలోని వివిధ సెక్షన్లను ఉదహరించి, వాటి చట్టబద్ధతను ప్రశ్నించారు. వక్ఫ్ (సవరణ) చట్టం 2025 మత స్వేచ్ఛకు ప్రాథమిక హక్కును, ఆర్టికల్ 25, 26 ప్రకారం మతపరమైన ఆస్తులను నిర్వహించే హక్కును ఉల్లంఘిస్తుందని అన్నారు.

## తిరుమలలో యాంటీ డ్రోన్ టెక్నాలజీ..

**(మొదటిపేజి తరువాయి)** 597 పోస్టుల భర్తీకి ఆమోదం ఒంటిమిట్ట ఆలయంలో నిత్య అన్నదానం చేయాలని నిర్ణయం తిరుమలలో యాంటీ డ్రోన్ టెక్నాలజీ వాడుకోవాలని నిర్ణయం తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, అమరావతి వెంకటేశ్వరస్వామి ఆలయం, నారాయణవనం కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, కపిలతీర్థం కపిలేశ్వరస్వామి ఆలయం, ఒంటిమిట్ట ఆలయాల అభివృద్ధి కోసం సమగ్ర బృహత్ ప్రణాళిక తయారీకి ప్రతిపాదనలు స్వీకరించాలని నిర్ణయం తిరుమలలోని బిగ్ క్యాంటీన్లు, జనతా క్యాంటీన్ల లైసెన్స్ ఫీజు నిర్ణయానికి ఆమోదం. భక్తులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పేరొందిన సంస్థలకు ఇవ్వాలని నిర్ణయం తితిదేలో పనిచేస్తున్న అన్యమతస్తులను బదిలీ చేసేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు, స్వచ్ఛంద పదవీ విరమణకు చర్యలు తీసుకునేందుకు ఆమోదం తుళ్లూరు మండలం అనంతవరంలోని తితిదే ఆలయం అభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించేందుకు ఆమోదం శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన డీడీ నెక్ట్స్ లెవెల్ చిత్ర బృందంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయం

## కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు!

**హరీష్ రావు, ఈటలకు కూడా..**

**కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి కమిషన్ విచారణలో భాగంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు (కేసీఆర్), మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ మంత్రి ఈటల రాజేందర్‌లకు నోటీసులు జారీ అయ్యాయి. కేసీఆర్ జూన్ 5న, హరీష్ రావు జూన్ 6న, ఈటల జూన్ 9న విచారణకు హాజరు కావాల్సి ఉంది.**




బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి కే చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఆయనతో పాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, ప్రస్తుత బీజేపీ నేత, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్‌కు కూడా కమిషన్ నోటీసులు ఇచ్చింది. జూన్ 5న విచారణకు హాజరుకావాలని కేసీఆర్‌ను ఆదేశించింది. అలాగే జూన్ 6న హరీష్ రావు, 9న ఈటల విచారణకు హాజరు కావాల్సిందిగా నోటీసుల్లో ఆదేశించింది. ఈ నోటీసులతో ఒక్కసారిగా తెలంగాణ రాష్ట్ర రాజకీయం వేడెక్కింది. కాళేశ్వరం నిర్మాణం సమయంలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న హరీష్‌రావు, ఆర్థిక మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్ ఉన్న విషయం తెలిసిందే. అందుకే వారికి కూడా నోటీసులు ఇచ్చింది కమిషన్. నిజానికి ఈ నెలాఖరుకే పినాకి చంద్రఘోష్ కమిషన్ రిపోర్ట్ ఇవ్వాల్సి ఉంది. కానీ, విచారణకు మరికొంత సమయం అవసరం అని భావించి గడువు పొడిగించింది రాష్ట్ర ప్రభుత్వం. సోమవారం కమిషన్ గడువు పొడిగించగా.. ఈ రోజు కేసీఆర్‌కు నోటీసులు ఇష్యూ అయ్యాయి. కమిషన్ గడువు ఇంకో 2 నెలలు అంటే జులై 31 వరకూ పొడిగించారు. నీటి పారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా దీనిపై జీవో కూడా ఇచ్చారు. నాడు మంత్రులుగా ఉన్న వారిని కూడా విచారించి అప్పుడు ఏం జరిగిందో పూర్తి అంచనాకు వచ్చాక నివేదిక ఫైనల్ చేయాలని భావించిన కమిషన్ కేసీఆర్‌తో పాటు హరీష్ రావు, ఈటలకు నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. ఇప్పటి వరకూ అధికారులు, నిపుణులు, కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులను మాత్రమే కమిషన్ విచారించింది. ఇప్పుడు ఏకంగా మాజీ ముఖ్యమంత్రి నుంచే కాళేశ్వరంపై వివరణ తీసుకోవడానికి విచారణకు పిలిచారు.

# సీఐపై సస్పెన్షన్ వేటు.. నగరంలో సంబరాలు..

### ఇంతకు అతను ఏం చేశారు?

**వరంగల్ కమిషనరేట్ లో వివాదాస్పద సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా గత కొంతకాలం నుండి ముద్రవేసుకున్న మిల్స్ కాలనీ సీఐ వెంకటరత్నంపై సస్పెన్షన్ వేటు పడింది. నన్ను ఎవరు ఏం చేయలేరన్నట్లుగా చెలరేగిపోయిన ఆ సీఐ అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడటంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సస్పెన్షన్ వేటు వేశారు.**

%వరంగల్ కమిషనరేట్ పరిధిలోని పరకాలలో పీఎస్‌లో గతంలో సిఐగా పనిచేసిన వెంకటరత్నం కొద్దిరోజుల క్రితం అక్కడి నుండి వరంగల్ నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పీఎస్‌కు ట్రాన్స్‌ఫర్ అయ్యారు ఇక్కడ సిఐగా బాధ్యతలు స్వీకరించారు. అయితే స్థానిక మంత్రి అనుచరుడి మెప్పుకోసం కొన్నాళ్లు వాళ్లకు అనుకూలంగా పని చేసిన ఇతను వాళ్ల ద్వారా ప్రశంసలు పొందాడు. ఆ తర్వాత కొన్ని విషయాల్లో వారిని తప్పుదారి పట్టించి తన వ్యక్తిగత కార్యక్రమాలతో పోలీస్ శాఖకు మచ్చ తెచ్చే విదంగా ప్రవర్తించారని అతనిపై విమర్శలు ఉన్నాయి. అయితే నగరంలో కొద్దిరోజుల క్రితం హత్యకు గురైన ఓ వైద్యుడి భార్యపట్ల ఇతను అసభ్యంగా ప్రవర్తించినట్లు పోలీస్ శాఖలో తీవ్ర చర్చ జరిగినట్టు సమాచారం. అయితే వైద్యుడి హత్యకేసులో అతని భార్యే ప్రధాన నిందితురాలిగా గుర్తించిన పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. ప్రియుడితో కలిసి భర్తను




హత్య చేసిందని ప్రియుడితో సహా ఆమెను జైలుకు పంపారు. ఈ క్రమంలో జైల్లో ఖైదీగా ఉన్న వైద్యుడి భార్యను విచారణ పేరుతో మూడురోజుల కస్టడీకి తీసుకున్న సీఐ.. పీఎస్ ఆవరణలోనే ఆమె పట్ల లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే కస్టడీ విచారణ తర్వాత ఆమెను జైలుకు తరలించే సమయంలో ఈ విషయం బయటికి రావడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సున్ ప్రీత్ సింగ్ ఘటనపై విచారణ చేపట్టారు. విచారణలో లైంగిక వేధింపులు నిజమని తేలడంతో ఆ సీఐను సీపీ సస్పెండ్ చేశారు. అయితే ఇతనిపై ఇవే కాకుండా మరికొన్ని ఆరోపణలు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. కొన్ని విషయాల్లో మంత్రి అనుచరుడి మెప్పుకోసం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇష్టా రాజ్యంగా వ్యవహరించినట్టు తెలుస్తోంది. మంత్రి అనుచరుడు చెప్పిన వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తూ వీడియో కాల్ ద్వారా వారిని సంతృప్తి చెందేలా చేసేవారని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో సీఐపై వచ్చిన ఆరోపణలు నిర్ధారణ కావడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సీఐ వెంకటరత్నంను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సీఐ సస్పెండ్ కావడంతో వరంగల్‌లోని ఆయన బాధితులు సంబరాలు జరుపుకుంటున్నారు.

# ప్రధాని మోదీ కీలక సమీక్ష..

**పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు సంచలన నిర్ణయం!**

**టూరిజం రంగాన్ని ప్రోత్సహించేందుకు తీసుకుంటున్న చర్యలపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పహల్గామ్ దాడి తరువాత కశ్మీర్‌కు టూరిస్టుల సంఖ్య తగ్గడంలో ఈ వ్యవహారంపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది. జమ్ముకశ్మీర్‌కు టూరిస్టులను ఆకర్షించేలా పలు కార్యక్రమాలను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.**

టూరిజం రంగాన్ని ప్రోత్సహించేందుకు తీసుకుంటున్న చర్యలపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పహల్గామ్ దాడి తరువాత కశ్మీర్‌కు



టూరిస్టుల సంఖ్య తగ్గడంలో ఈ వ్యవహారంపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది. జమ్ముకశ్మీర్‌కు టూరిస్టులను ఆకర్షించేలా పలు కార్యక్రమాలను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ కీలక సమావేశం నిర్వహించారు. ప్రధాని మోదీ అధ్యక్షతన కీలక సమావేశం జరిగింది. పర్యాటక రంగంపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు ప్రధాని మోదీ. ఈ సమావేశానికి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆపరేషన్ సింధూర్ , పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల కారణంగా టూరిజం రంగం పై తీవ్ర ప్రభావం పడింది. అంతర్జాతీయ టూరిస్టుల సంఖ్య తగ్గింది. కశ్మీర్‌కు కూడా వెళ్లడానికి టూరిస్టులు పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. దీంతో పర్యాటకులను ఆకర్షించడానికి తీసుకోవాల్సిన చర్యలపై మోదీ చర్చించారు. పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల కారణంగా జమ్ముకశ్మీర్‌లో పర్యాటక రంగంపై తీవ్ర ప్రభావం పడింది. కశ్మీర్‌లో టూరిస్టుల భద్రతపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కూడా ఇప్పటికే హొటల్ యాజమానులతో సమావేశమయ్యారు. కశ్మీర్ ప్రభుత్వానికి కేంద్రం నుంచి అన్ని విధాలా సహకారం ఉంటుందని మోదీ తెలిపారు. జమ్ముకశ్మీర్‌లో పర్యటించడానికి వచ్చే ప్రతి పౌరుడికి రక్షణ కల్పిస్తామని కేంద్రం భరోసా ఇస్తోంది. దేశంలో టూరిజం ప్రాజెక్టల పురోగతిపై కూడా అడిగి తెలుసుకున్నారు మోదీ. కేంద్ర టూరిజం శాఖ మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ , సహాయ శాఖ మంత్రి సురేశ్ గోపి , కేంద్ర టూరిజం శాఖ కార్యదర్శి విద్యావతి ఈ సమావేశానికి హాజరయ్యారు. భారత్‌ను అంతర్జాతీయ టూరిజం మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలపాలని అధికారులకు మోదీ సూచించారు. అధ్యాత్మిక టూరిజం, స్వదేశ్ దర్శన్ లాంటి కార్యక్రమాలపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని కోరారు. అధ్యాత్మిక క్షేత్రాల్లో భక్తులకు వసతుల కల్పనపై దృష్టి పెట్టాలన్నారు. టూరిస్ట్ ప్లేస్‌లను మరింత అభివృద్ధి చేయాలన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తరువాత కశ్మీర్‌కు పర్యాటకులు తగ్గిన సంగతి వాస్తవమేనని కేంద్రం చెబుతోంది. ఇదే సమయంలో ప్రధాని మోదీ టూరిజం రంగంపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించడం అందరి దృష్టిని ఆకర్షించింది

## మిస్‌వరల్డ్ సుందరీమణుల పర్యటనపై మాజీ ఎంపీ కీలక వ్యాఖ్యలు..

**హైదరాబాద్‌లో జరుగుతున్న మిస్‌వరల్డ్ పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన సుందీమణులను ప్రభుత్వం తెలంగాణలోని ప్రసిద్ధ ప్రదేశాలకు తీసుకెళ్లడంపై మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. సుందరీమణులను రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రసిద్ధ ప్రదేశాలకు తీసుకెళ్లిన ప్రభుత్వం 125 అడుగుల అంబేదర్కర్ విగ్రహం వద్దకు తీసుకెళ్లడం విస్మరించిందని ఆయన ఆరోపించారు.**



72 మిస్‌వరల్డ్ పోటీలను హైదరాబాద్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన 109 దేశాల సుందరీమణులకు ప్రభుత్వం తెలంగాణలోని ప్రసిద్ధ ప్రదేశాలను చూయిస్తోంది. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. మిస్ వరల్డ్ పోటీలకు వచ్చిన సుందరీమణులను ప్రభుత్వం తెలంగాణలోని నాగార్జున సాగర్,ఛార్మినార్, చౌమొహల్లా ప్యాలెస్, వెయ్యి స్తంభాల గుడి,రామప్ప గుడి, యాదగిరి గుట్టా ఇలా అన్ని ప్రదేశాలకు తీసుకెళ్లింది. కానీ ప్రపంచంలో గొప్పగా హైదరాబాద్ నడి ఒడ్డున నిర్మించిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్దకు తీసుకువెళ్లడం ప్రభుత్వం విస్మరించిందని ఆయన ఆరోపించారు. జూన్ 2వ తేదీన మిస్ వరల్డ్ విజేతలు, పోటీదారులను గవర్నర్ వద్దకు తీసుకువెళ్తున్నారని.. అయితే గవర్నర్ వద్దకు తీసుకెళ్లే ముందే వారికి సెక్రటేరియెట్ ముందు ఉన్న అమరజ్యోతిని చూపించాలని మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్ కుమార్ అన్నారు. ఇదిలా ఉండగా మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడంపై ఆయన మాట్లాడారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ ఇలా అన్నారు.. కమీషన్ నోటీసులు ఇచ్చినట్లు తెలిసింది. ఏం నోటీసులు ఇచ్చారు, నోటీసుల్లో ఏముందో తెలిసిన తర్వాత దనిపై స్పందిస్తానని ఆయన అన్నారు.

## ఇంటి నిర్మాణం కోసం తవ్వుతున్న కూలీలు.. మెరుస్తూ కనిపించాయ్..



మధ్యప్రదేశ్‌లోని షహ్డోల్ జిల్లాలోని ఖామ్హా గ్రామంలో ఇంటి నిర్మాణం కోసం భూమిని తవ్వుతుండగా కార్మికులు పురాతన బంగారం, వెండి నాణేలను బయటపడ్డాయి. ఈ సంఘటన మే8, 2025న జరిగింది. ఈ నిధిని కనుగొన్న కార్మికులు దాన్ని యజమానికి లేదా అధికారులకు తెలియజేయకుండా తమ మధ్యే పంచుకున్నారు. గ్రామస్తులకు ఈ విషయం తెలిసి ఇంటి యజమాని పూరణ్ సింగ్ గోండ్‌కు మే 12న సమాచారం అందించారు. యజమాని వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. పోలీసులు విచారణ చేపట్టి ముగ్గురు కార్మికుల వద్ద నుండి 51 వెండి నాణేలు, 2 బంగారు నాణేలను స్వాధీనం చేసుకున్నారు. పురావస్తు నిపుణుల అభిప్రాయాల ప్రకారం, ఈ నాణేలు మధ్యయుగ కాలానికి చెందినవిగా భావిస్తున్నారు. వెండి నాణేలు షేర్ షా సూరి కుమారుడు ఇస్లాం షా సూరి కాలానికి చెందినవిగా, బంగారు నాణేలు అలా ఉద్దీన్ ఖిల్జీ పాలన కాలానికి చెందినవిగా గుర్తించారు. నిపుణుల ప్రకారం, ఈ నాణేలకు పురాతన ప్రాముఖ్యత ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సంఘటన భారతదేశంలో పురాతన నిధులకు సంబంధించిన మరో ఆసక్తికర ఉదాహరణగా నిలిచింది. కొన్ని నాణేలను స్థానిక బంగారు వ్యాపారులకు విక్రయించినట్లు అనుమానాలు ఉన్నాయి. దీనిపై విచారణ కొనసాగుతోంది. భారత నిధి చట్టం ప్రకారం, పురాతన నిధులు లేదా నాణేలు కనుగొనబడినప్పుడు, వాటిని సంబంధిత అధికారులకు తెలియజేయాలి. అలా చేయకపోతే, చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

### వీధి సుబ్రహ్మణ్యం హత్యకు గురై ఈనాటికీ

# మూడు సంవత్సరాలు

**కలెక్టరేట్‌లో వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో వినతి పత్రం అందజేత**

**కాకినాడ బ్యూరో మే 20సూర్య న్యూస్** డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య గురి కాబడి నేటికి మూడు సంవత్సరాలు పూర్తయ్యాయి అయినా ప్రభుత్వ పరంగా అందవలసిన



రాయితీలు ఆ కుటుంబానికి నేటికీ అందలేదని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా( అంబేడ్కర్) రాష్ట్ర అధ్యక్షులు పిట్టా వరప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టరేట్ లోని ప్రజా ఫిర్యాదుల విభాగంలో వీధి సుబ్రహణ్యం తల్లిదండ్రులు వీధి నూకరత్నం, వీధి సత్యనారాయణ లతో కలసి కలెక్టర్ షాన్ మోహన్ సగిలి కి వినతిపత్రం సమర్పించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో బాధిత కుటుంబానికి చట్ట ప్రకారం అందించవలసిన భూమి, ఇల్లు, నేటికీ అందించలేదని తెలియజేశారు. అనారోగ్యము, వార్ధక్యంతో బాధపడుతున్న సత్యనారాయణ, నూకరత్నాలను చిన్న కుమారుడు వీధి నవీన్ కుమార్ కూలీపనులు చేసి పోషిస్తున్నాడు అన్నారు. వీధి నవీన్ కు ఏదో ఒక ఉద్యోగం ఇచ్చి ఆదుకుంటామని ఇచ్చిన హామీని రాజకీయ నాయకులు, అధికారులు కూడా నేటికీ నెరవేర్చలేదన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల లోపలనే నవీన్ కు ఉద్యోగం ఇస్తామని భూమిని ఇల్లును కూడా త్వరలోనే అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. వీరి వెంట వన్నెకూటి రమణా రావు ఉన్నారు.

### ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి

# అరెస్ట్ దారుణం

**ఎటువంటి అవినీతి ఆరోపణలు లేని అధికారి**

**కేవలం రాజకీయ దురుద్దేశం తోనే ప్రభుత్వ ఉన్నతాధికారుల పై కేసులు**

**ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందించిన వైకాపా నాయకులు**

**పులివెందుల టౌన్ మే 20సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం చేస్తున్న కక్షపూరిత అక్రమ అరెస్ట్ లపై మంగళవారం పులివెందుల ఆర్డీవో కార్యాలయంలో ఇంచార్జ్ అధికారి రెడ్డి



లక్ష్మి కి వైసీపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ దురుద్దేశం తో ప్రభుత్వ ఉన్నతాధికారుల పై అక్రమ కేసులు నమోదు చేసి జైలు కు పంపించడం జరుగుతోందని, కృష్ణమోహన్ రెడ్డి దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో పాడా సంస్థ ప్రత్యేక అధికారి గా విధులు నిర్వహిస్తూ, పులివెందుల ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పులివెందుల లోని ప్రజలతో మమేకమవుతూ ఈ ప్రాంతానికి సుపరిచిత వ్యక్తిగా, ఎటువంటి అవినీతి ఆరోపణలు లేకుండా మంచి ప్రభుత్వ అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. గత 20 ఏళ్లుగా పులివెందుల ప్రాంత ప్రజలకు, ప్రాంతానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సేవ చేస్తున్న ప్రభుత్వ అధికారి పై, మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి మీద కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్య లో భాగంగా అక్రమ కేసు ల్లో ఇరికించడం బాధాకరమని తెలిపారు. ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి కాకుండా మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి పై, పీఎస్ ఆంజనేయులు లాంటి ఉన్నత అధికారులపై అక్రమ కేసులు పెట్టి వేధించడం వంటి కార్యక్రమాలు మానుకొని హెూమ్ మినిస్టర్, ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమం అభివృద్ధి పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మెన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, రాష్ట్ర మాజీ ఛైర్మెన్ రసూల్, వైస్ ఛైర్మెన్ హాఫీజ్, పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్, రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి, కౌన్సిలర్ లు రాజశేఖర్ రెడ్డి, ఖాదర్ భాషా, పద్మనాభ రెడ్డి, కో ఆప్షన్ చంద్రమౌళి, వైసీపీ నాయకులు రంగాపురం మధు, కోళ్ల భాస్కర్, కృష్ణమూర్తి, విజయ్ భాస్కర్ రెడ్డి, రవి, తోటంశెట్టి హరి, శ్రీరాములు, యూత్ నాయకులు జశ్వంత్ రెడ్డి, మారుతి రెడ్డి, ప్రశాంత్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీరుకు దారేది

**చౌడేపల్లి మే 20 సూర్య న్యూస్** మండల కేంద్రమైన చౌడేపల్లి లో హైస్కూల్ వీధి ఎదురుగుండా గాంధి బొమ్మ ముందుభాగం కొద్దిపాటి వర్షానికే సముద్రాన్ని




తలపిస్తుంది. వర్షపు నీరు ఎటుపోవాలో దిక్కుతోచక అక్కడే సముద్రంలా ఉండి పోయాయి. ఈ మద్య డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉంటే గాంధీ వీధిలో నూతనంగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టారు, పూర్తి కూడా ఐనది. ఐతే కాలువల్లో కి నీరు వాటం ఎలా వేళ్ళాలో మేస్త్రిలు ఎలా పెట్టారో తెలియదు, వర్షం పడగానే వర్షపునీరు మొత్తం రోడ్డుపైనే ఉండి పోయినది. కావున సంబంధిత అధికారులు వర్షపు నీరు పోవడానికి దారి చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### జన్మదినం సందర్భంగా...

# రక్తదానం చేసిన అభిమానులు

**పామిడి మే 20 సూర్య న్యూస్** నందమూరి తారక జన్మదినం సందర్భంగా పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రి నందు మంగళవారం టీం తారక్ కమిటీ సభ్యులు



అభిమానులు దాదాపు 50 మంది రక్తదానం చేశారు అనంతరం టీం తారక సభ్యులు మాట్లాడుతూ సినీ హీరో సినీ ఇండస్ట్రీలోకి వచ్చి అతి తక్కువ సమయంలోనే రికార్డులు బద్దలు కొట్టిన ఘనుడు రాబోయే రోజుల్లో ఎప్పటికీ నందమూరి తారక రామారావు కూడా ఒకడు ఎందుకంటే గతంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు అడుగుజాడల్లో నడుచుకుంటూ తాతకు తగ్గ మనవడిలా ఎపాత్ర వేసన అందరిని ఆకట్టుకుంటూ అందరిని మెప్పింప చేస్తున్న నందమూరి తారక రామారావు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పలు దేవాలయాల్లో చర్చల్లో మసీదుల దగ్గర ప్రార్ధనలు కూడా టీం తారక సభ్యులు పలు సేవా కార్యక్రమాలు విషమున్ని కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి తారక రామారావు అభిమానులు టీం తారక సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళలే లక్ష్యంగా చైన్ స్నాచింగ్

**చౌడేపల్లి మే 20 సూర్య న్యూస్ :**

ఒంటరి మహిళలే లక్ష్యంగా చైన్ స్నాచింగ్ కి పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి 152 గ్రాములు బంగారు, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్న పోలీసులు. గత కొద్ది రోజులుగా సోమల, గంగవరం, పెద్దమండ్యం, చిన్నమండ్యం, గాలివీడు మరియు నిమ్మనపల్లె మండలాల్లో ఒంటరిగా దారిలో వెళ్తున్నా మహిళలను టార్గెట్ చేసి చైన్ స్నాచింగ్ కి పాల్పడుతున్న పి.టి.యం మండల పరిధిలోని నారాయణపల్లి గ్రామానికి చెందిన పెద్దశెట్టి శంకర, మదనపల్లి బసినికొండ కి చెందిన సాధనాల హరి అనే ఇద్దరు వ్యక్తులను పట్టుకొని చైన్ స్నాచింగ్, దొంగతనాలు పలు నేరాలపై ఉక్కుపాదం మోపి, ఈ విషయముగా చిత్తూరు జిల్లా ఎస్.పి మణికంఠ చందోలు, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చైన్ స్నాచింగ్ నేరస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టమని ఇచ్చిన ఆదేశాల సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ పలమనేరు గారి పర్యవేక్షణలో పుంగనూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ భూపాల్ మరియు సోమల యస్సై శివశంకర్ మరియు పలమనేరు ఐడి పార్టీ సిబ్బంది ఏ.యస్సై శ్రీనివాసులు నాయుడు పోలీస్





సిబ్బంది అల్లాఉద్దీన్, శశిధర్, ఎల్లప్ప ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగింది. పోలీసులు వీరిని అదుపులోకి తీసుకుని మొత్తం 6 చోట్ల ఒంటరిగా ఉన్న మహిళల మెడలో చైన్ స్నాచింగ్ చేసి సుమారుగా 152 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు దొంగతనానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ మొత్తం విలువ 10 లక్షలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీరిపై గత మూడు నెలలుగా చిత్తూరు, అన్నమయ్య జిల్లాలలో చైన్ స్నాచింగ్ దొంగతనములు చేస్తూ ఇంతవరకు తప్పించుకొని తిరుగుతుండగా చిత్తూరు జిల్లా యస్పి మణికంఠ చందోలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగింది. ఈ చైన్ స్నాచింగ్స్ కేసులో నిందితులను పెట్టుకోవడం లో ప్రతిభ చూపిన సిబ్బందిని అభినందిస్తూ, డిఎస్పీ దేగల ప్రభాకర్ చేతుల మీదగా రివార్డు లు ఇవ్వడం జరిగింది.

### పూజ కార్యక్రమంలో పాల్గొన్న

# మెట్టు విశ్వనాథ రెడ్డి




**రాయదుర్గం మే 20 సూర్య న్యూస్** బొమ్మనహాల్ మండలం ఉంతకల్లు గ్రామం లో విశ్వనాథ్ రెడ్డి దంపతులు దేవమ్మ దేవి దేవస్థానంలో ఆకు పూజ అభిషేకం ప్రత్యేక పూజలు చేయించి తదనంతరం భక్తాదులకు అన్నదాన కార్యక్రమం చేసిన, మెట్టు విశ్వనాథ రెడ్డి దంపతులు, మెట్టు విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ దేవి అనుగ్రహంతో సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కేటియస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

**రాయదుర్గం మే 20 సూర్య న్యూస్** రాయదుర్గం కేటీయస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025 –26 వ విద్యాసంవత్సరానికి గాను ప్రథమ సంవత్సరం డిగ్రీలో చేర్చుకోవడానికి అవసరమైన సన్నాహాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా"ఆర్. రఘురామూర్తి



తెలియజేశారు. ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థిని, విద్యార్థులు కేటీయస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి కళాశాల అప్లికేషన్ పొంది దానికి అవసరమైన సంబంధిత జిరాక్స్ ధ్రువపత్రాలను అందజేయ వలసినదిగా తెలియజేయడమైనది. ఆన్లైన్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభం కాగానే ప్రవేశాలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కళాశాలలో బిఎ కోర్స్ నందు ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, స్పెషల్ తెలుగు, బీకాం నందు కంప్యూటర్ అప్లికేషన్స్, బీకాం జనరల్, బిఎస్సి నందు మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, మైక్రో బయాలజీ, బాటని మొదలైన మేజర్ సబ్జెక్టులు కలవని డిగ్రీ కోర్సులు చదవడానికి అవసరమైన అన్ని హంగులు కార్పొరేట్ కళాశాల స్థాయిలో ఉన్నవని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. కళాశాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5:00 దాకా కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉంటుందని మీరు ఈ చరవాణి నంబర్లు. 79814 82847 , 90302 60294, 81068 61943,9989660435 సంప్రదించి వివరాలు తెలుసుకొని అప్లికేషన్ అందజేయవలసిందిగా ప్రిన్సిపల్ తెలిపారు.

### రైతుల సమక్షంలోనే చర్చిద్దాం...

# ప్రజలకు నిజాలు తెలియచేద్దాం

**ముహూర్తం బుధవారం ఉదయం 11గంటలకు... స్థలం జీడిపల్లి రిజర్వాయర్**

**హంద్రీనీవాపై బహిరంగ చర్చపై శివరామిరెడ్డికి కాలవ ఆహ్వానం**

**రాయదుర్గం మే 20 సూర్య న్యూస్** హంద్రీనీవాపై సమగ్ర వివరాలతో బుధవారం ఉదయం 11 గంటలకు బహిరంగ చర్చకు జీడిపల్లి రిజర్వాయరు వద్ద సిద్ధంగా ఉంటానని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. తమ



ప్రభుత్వంపై బురద చల్లుతున్న వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే శివరామిరెడ్డి చర్చకు రావాలని కాలవ ఆహ్వానించారు. రైతుల సమక్షంలో అన్ని విషయాలు చర్చిద్దమన్నారు. రాయదుర్గంలోని తన నివాసంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో బహిరంగ చర్చపై స్పష్టత నిచ్చారు. హంద్రీనీవా పై చర్చకు రావాలని పిలుపునిస్తే శివరామిరెడ్డి స్పందించారన్నారు. అనంతపురంలోని ప్రెస్ క్లబ్ లో ఈనెల 21, 22 తేదీల్లో మీడియా సమక్షంలో చర్చలు జరపటానికి ఆహ్వానిస్తే ఆయన ఉరవకొండ నియోజకవర్గంలో చర్చకు సిద్ధమని అంగీకరించారన్నారు. ఆయన కోర్కె ప్రకారమే ఉరవకొండ నియోజకవర్గ పరిధిలో హంద్రీనీవాకు అత్యంత కీలకమైన జీడిపల్లి రిజర్వాయర్ వద్దనే చర్చిచటానికి సిద్ధమన్నారు. ఆయన మాట ప్రకారమే బుధవారం ఉదయం 11 గంటలకు జీడిపల్లి వద్ద సిద్ధంగా ఆయన రాకకోసం ఎదురు చూస్తానన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు రూపకల్పన స్థాయి నుండైనా, 1995 తరువాత మారిన ప్రభుత్వాల పాలనలోనైన, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం లో జరిగిన పనులు అందులో అవినీతి, అక్రమాలపై నైనా, రోశయ్య పాలనలో రఘువీరారెడ్డి చనువుతో జరిగిన అభివృద్ధైనా, విజిలెన్స్, లేదా కాగ్ నివేదికలపై నైనా సరే మాట్లాడేందుకు తాను సిద్ధమని వివరించారు. ప్రజలకు వాస్తవాలు తెలియచేయటానికి ఇదే మంచి అవకాశంగా తాను భావిస్తున్నానని వివరించారు.

# జెసిటీ కాలేజీ విద్యార్థిని ఫస్ట్ ర్యాంక్

**రెండు స్వర్ణ పథకాలను కైవసం చేసుకున్న షేక్.నాఫియా తబస్సుమ్**

**పులివెందుల టౌన్ మే 20 సూర్య న్యూస్ :** పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు నూరుల్లాహ్ కుమార్తె షేక్.నాఫియా తబస్సుమ్ అన్నా యూనివర్సిటీకి అనుసంధానం జె.సి.టీ కాలేజీ లో ఫస్ట్ ర్యాంక్





సాధించి రెండు స్వర్ణ పథకాలను కైవసం చేసు కుందని తండ్రి నూరుల్లాహ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెసిటి ఇంజనీరింగ్ టెక్నాలజీ కాలేజ్ ఆఫ్ కోయంబత్తూర్ లో ఈ.సీ.ఈ పూర్తి చేసి కాలేజీలోని ఫస్ట్ ర్యాంక్ వచ్చిన శుభ సందర్భంలో కాలేజీ యాజమాన్యం రెండు స్వర్ణ పథకాలను బహుకరించినట్లు షేక్.నాఫియా తబస్సుమ్ తండ్రి పులివెందుల వాసి జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లాహ్ తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తూ ప్రతి విద్యార్థిని విద్యార్థి కష్టపడి ఉన్నత చదువులు చదివి అటు కాలేజీకి తల్లిదండ్రులకు మంచి పేరు సంపాదించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు.

### ఘనంగా సినీనటుడు యంగ్ టైగర్....

# జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు

**జగ్గంపేట మే 20: సూర్య న్యూస్:** జగ్గంపేట లో ఘనంగా ప్రముఖ సినీ నటులు యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా జగ్గంపేట నాగేశ్వర థియేటర్ లో యమదొంగ వేడుకలో పాల్గొని సినిమా చూసి థియేటర్ నుండి అభిమానులందరూ కలిసి తీన్మార్ డాన్స్ లతో జగ్గంపేట సెంటర్ చేరుకున్నారు. అక్కడ అభిమానులు భారీ కేక్ ఏర్పాటుచేసి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, జూనియర్ ఎన్టీఆర్ వీరాభిమాని పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ 42వ పుట్టినరోజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరిశెట్టి భద్రం ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి కేకులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మారిశెట్టి భద్రం మాట్లాడుతూ జగ్గంపేటలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు చేస్తున్న సేవలను కొనియాడారు. బోరున వర్షం కురుస్తున్న వర్షాన్ని సైతం




లెక్కచేయకుండా తమ అభిమానాన్ని చాటుకున్నారని భద్రం అన్నారు. నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని ఇంకా ఎన్నో మంచి హిట్ సినిమాలు తీయాలని కోరారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన చేస్తున్న సేవలను స్ఫూర్తిగాఅభిమాన సంఘాలన్నీ కలిసి అయిన బాటలోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పీలా మణికంఠ, గద్దె కిషోర్, అల్లు సాయిరాం, సందక ప్రసాద్, మైపాల సుధా, దయాసాగర్, రాజేష్, శ్రీదేవి స్వీట్ స్టాల్ జగదీష్ అధిక సంఖ్యలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన

## తెదేపా జిల్లా కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి

**వేముల మే 20సూర్య న్యూస్:** శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల నియోజకవర్గం లోని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి పంపిణీ చేశారు. వేముల మం డలంలోని గొందిపల్లి, పంచాయ తీలోని రంగోరుపల్లె, గ్రామంలో ఉండే కళ్ళముల శ్రీనివాసరెడ్డి కీ 100000/- రూ" లబ్ధిదారుని ఇంటి దగ్గరికి వెళ్లి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బొజ్జ మైసూరా రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చొరవతో, సీఎం రిలీఫ్ ఫండ్ తో నియోజకవర్గంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని మైసూరా రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అలాగే ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని మరియుసీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మైసూరా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు, శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి, గంగా చంద్రారెడ్డి, రమేష్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## వైద్యం విద్యకు రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ సాయం

**కాకినాడ బ్యూరో మే 20సూర్య న్యూస్** వైద్యం, విద్యకు రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ (1978) ఛారిటబుల్ ట్రస్ట్ సహాయపడుతుంది అందులో భాగంగా మంగళ వారం డాక్టర్ బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్ ఆవరణలో రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ (1978) ఛారిటబుల్ బుల్ ట్రస్ట్ కార్యాలయంలో సుమారు ఒక లక్ష 25 వేల రూపాయలు విలువ చేసే సహాయాన్ని అందించారు. ఎంబీఏ చదువుతున్న విద్యార్థికి ల్యాప్ టాప్, డిగ్రీ చదువుతున్న నలుగురు విద్యార్థులకు స్కాలర్, మధు మేహ వ్యాధితో బాధపడుతున్న ఐదేళ్ల బాబుకు 3 నెలలకు సరిపడ మందులు, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఒక మహిళకు 3 నెలలకు సరిపడ్డ మందులు మొత్తం అన్ని కలిపి ఆ ఏడుగురుకి లక్ష ఇరవై ఐదువేలు రూపాయలు విలువ చేసే సేవా కార్య కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ ఆడిటర్ రెడ్ కాన్వెంట్ పూర్వ విద్యార్థి తాళ్లూరి శ్రీనువాసు చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ బాదం బాలకృష్ణ మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య లకు సంబంధించిన సేవా కార్యక్రమాలకు ప్రాముఖ్యత ఇస్తున్నాయని బాగా చదువుతున్న విద్యార్థులను వీలైనంత వరకు ట్రస్ట్ ద్వారా తమ పూర్వ విద్యార్థుల సహకారంతో కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఎన్ కళ్యాణి, ఎ సరళ తదితరులు పాల్గొన్నారు.




### తహశీల్దార్ కార్యాలయం ఎదుట

## వ్యవసాయ కార్మిక, సిఐటీయూ సంఘాల నిరసన

**గోరంట్ల మే 20 సూర్య న్యూస్:** పట్టణం లోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం, సిఐ టీయూ సంఘాల ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత , భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష , కార్యదర్శులు ముద్దల వెంకటరమణప్ప , మహబూబ్ బాషా ల అధ్యక్షతన కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లా డుతూ నేటి నిరసనను కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయన్నారు. ప్రధానంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు ఉద్యోగులు గ్రామీణ వ్యవసాయ పేదల సంక్షేమం పేరుతో గద్దెనెక్కి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారి స్తోందన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి అమ్మకాలు చేయడం కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను తీసుకు రావడం, రైతుల పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయక పోవడం ఉపాధి కూలీల వేతనాలు బకాయిలు ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ లు కల్పించక పోవడం వంటి ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ దగా చేస్తున్నా యన్నారు, వీటిని వ్యతిరేకస్తూ నిరసనను కొనసాగిస్తూ కనీస వేతనాలు 36 వేలు , 4 లేబర్ కోడ్ లు రద్దు కనీస మద్దతు ధర చట్టం ఉపాధి పని దినాలు 200 రోజులు రోజు కూలి 600ప్రైవేట్రంగంలోరిజర్వేషన్ లు పేదలు నివాసం ఉన్న స్థలాల్లో నివాస హక్కులుకల్పించాలనిడిమాండ్లతోకూడిన వినతిపత్రం తహసీల్దార్ మారుతికి అందజేశారు ఈ కార్యక్రమం లో ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు అంజలి , మీసాల ఆంజనేయులు , రామాంజినేయులు , అచ్చమ్మ , శోభ , గంగమ్మ , నంజుండప్ప , గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాము,అంజినప్ప, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ముజీబుల్లా, రామాంజి నేయులు, మహమ్మద్, నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.



## పది పరీక్షలకు 12 మంది ఆఫ్సెంట్

**తుగ్గలి మే 20సూర్య న్యూస్** పది సప్లమెంటరీ పరీక్షలకు 12 మంది విద్యార్థులు ఆఫ్సెంట్ అయ్యారని తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబురావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తుగ్గలి మండలంలొ మార్చి నెలలో జరిగిన పది పరీక్షలలో హిందీ సబ్జెక్ట్ లొ 23 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని తెలిపారు. హిందీ సబ్జెక్ట్ సప్లమెంటరీ పరీక్షలకు 23 మంది కి గాను కేవలం 11 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారని ఆయన తెలిపారు.

# సిపిఐ ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభలు జయప్రదం చేయండి

**చింతలపూడి మే 20 సూర్య న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభలు జూలై 5 6 7 తేదీలలో చింతలపూడి పట్టణంలో జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు మామిళ్ళపల్లి వసంతరావు పిలుపునిచ్చారు. ఈరోజు సిపిఐ కార్యాలయం నందు మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100, సంవత్సరాలు అయిందని చింతలపూడి తాలూకాలో సిపిఐ ఏర్పడి 84 సంవత్సరాలు కావస్తుందని, ఇప్పటికీ జిల్లా మహాసభలు ఇక్కడ నిర్వహించలేదని మొట్టమొదటిసారిగా చింతలపూడి ప్రాంతంలో జిల్లా మహాసభలు జరుపుతున్నామని, చింతలపూడి తాలూకాలో అసైన్మెంట్ భూములు మిగులు భూముల చట్టాల అమలకు ఆందోళన చేసి బినామీ ఎస్సైన్మెంట్ పట్టాల రద్దుకై పోరాడిందని, ప్రభుత్వ బంజరు పోరంబోకు భూములు, సర్వోదయ భూములు,ల్యాండ్ పేర్మింగ్ సొసైటీ భూములు, సోషల్ ఫారెస్ట్ జీడిమామిడి తోటల భూములు వేలాది ఎకరాలను పోరాటాల ద్వారా పేదలకు దక్కవలచిందని అటవీ బంజరులను చెట్టు పట్టా పథకం కింద భూమిలేని పేదలకు ఇవ్వాలని, మూడు దశాబ్దాల పాటు సమరసిర పోరాటాలు నడిపి ప్రభుత్వంతో వన సంరక్షణ సమితులను పెట్టించి అటవీ బంజరులను ఆయా గ్రామాల పేదలకు దక్కిందని, చింతలపూడి తాలూకాలో లక్ష ఎకరాలకు పైగా అన్ని రకాల ప్రభుత్వ భూములను పేదలకు దక్కించిందని, ఈ భూ పోరాటాలలో అనేక పోలీస్ కేసులు జైలు శిక్షలు అనుభవించిన చరిత్ర చింతలపూడి ఏరియా కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు. పార్టీ ఏర్పడినప్పటి నుంచి చింతలపూడి ప్రాంత అభివృద్ధికై సిపిఐ అంకితమైందని రైతు కూలి పక్షాన నిలబడి ప్రజలతో నిర్విర్యామయంగా పనిచేస్తుందని జిల్లా అభివృద్ధిలో భాగంగా చింతలపూడి ప్రాంతం ఎదుర్కొంటున్న అభివృద్ధి సమస్యల పరిష్కారానికై కార్యక్రమం రూపకల్పనకు పార్టీ ఏలూరు జిల్లా మహాసభలు ఉపయోగపడతాయని, ఈ జిల్లా మహాసభ ప్రదర్శనకు 5,000 మంది సిపిఐ సభ్యులు సానుభూతిపరులు ప్రజాసంఘాలవారు హాజరవుతారని, ఈ మహాసభల జయప్రదానికై ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించి మహాసభలు విజయవంతానికి కృషి చేయాలని, పార్టీ శ్రేణులకు ప్రజలకు పిలుపునిచ్చారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గురవయ్య, సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు, సహాయ కార్యదర్శి దంతా కృష్ణ, ఎస్కే మస్తాన్, ఎం. అలెగ్జాండర్, తాడిగడప మాణిక్యాలరావు, మోర్తా అమ్ములు, ఏఐవైఎఫ్ జిల్లా కోకన్వీనర్ తొర్లపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ధలే చిట్టిబాబు

**ప్రత్తిపాడు మే 20సూర్య న్యూస్:** పెద్ద శంకర్ల పూడి వైసిపి నేత అన్నవరం పాలకమండలి సభ్యులు ధలె చిట్టిబాబుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో స్థానం కల్పించారు. రాష్ట్ర వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం, జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా, ముద్రగడ పద్మనాభం, నియోజక వర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరి సూచనలతో కాకినాడ జిల్లా కార్యదర్శిగా ఆర్గనైజింగ్ చిట్టిబా బును నియమించారు. ఈ సందర్భంగా చిట్టి బాబుకు పలువురునేతలు, అభిమానుల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లాపార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజాకు, పెద్దలు గురువులు ముద్రగడ పద్మనాభం మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరికి కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ పార్టీ, నాయకుల సూచనలతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.



### ఎస్సీ కులాలను హీనాతి హీనంగా చూస్తున్న

## రాష్ట్ర ప్రభుత్వాలు

**బీసీ ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న రాజకీయ నాయకులు**

**పామిడి మే 20 సూర్య న్యూస్** కూతమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ ఎస్టీ కులాలపై ప్రతిరోజు ఏదో ఒక చోట దాడులు నిర్వహించడం చాలా సిగ్గుచేటని మంగళవారం సాకే ఓబులేసు భారతీయ భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు మీడియా సమావేశంలో నిర్వహించారు. అనంతరం సాకే ఓబ్లేస్ మాట్లాడుతూ తిరుపతిలో బీటెక్ చదువుతున్న దళిత విద్యార్థి జేమ్స్ మాల కులానికి చెందిన వ్యక్తిని దుర్మార్గంగా చిత్రహింసలు చేస్తూ కొట్టడం చాలా బాధాకరం రాష్ట్రంలో కూటం ప్రభుత్వం వచ్చిన తర్వాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో ఎస్సీ మాలల్ని బహిష్కరించడం దౌర్జన్యాలు చేయడం బీసీలను బడుగు బలహీన వర్గాలను అణిచివే ధోరణిలో చేస్తున్నారు ఈ దౌర్జన్యాలు అణచివేతలు ఇలాగే కొనసాగితే ఉద్యమాలు చేపడతామని మీడియా సమక్షంలో హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న ఆంజనేయులు . గట్టు రామాంజనేయులు భారతీయ భీమ్ సేన వ్యవస్థాపకులు జై భీమ్ రామాంజనేయులు కలమడి నల్లప్ప కణంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కండ్లపల్లిలో కన్నులవిందు కల్పించిన కళాకారులు

**పామిడి మే 20 సూర్య న్యూస్:** మండల పరిధిలోని కండ్లపల్లి గ్రామంలో పామిడి స్వరరాగ నాటక కళా సమితి ఉచిత శిక్షణాలయం ఆధ్వర్యంలో సృజనాత్మక ప్రభుత్వ తెలుగు భాష సాంస్కృతిక శాఖ సహకార ముచే సోమవారం రాత్రి నిర్వహించిన హరిశ్చంద్ర ఉచిత రంగస్థల పౌరాణిక నాటకం చూపరులకు కన్నుల విందుగా కనపరిచారు. నాటకం వేకువజాము నాలుగు గంటల వరకు కనులార్పకుండా చూసి తన్మయం చెందారు. ఈ నాటకం నందు పుంజా కృష్ణారావు,నరహరి, ఎం దేవరాజు, నారాయణరెడ్డి మస్తాన్ ఆంథోనీ, కండ్లపల్లి హనుమంతు రెడ్డి వనజ కుమారి పెనుగొండ నాగవేణి పోటీపడి తమ తమ గానమాదుర్య నటనాచాతుర్యంచే ప్రజలను ఎంతో ఆకట్టుకుని ముగ్ధులను చేశారు. భక్తి రసమైన ఈనాటకమును తిలకించుటకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని కళాకారులు హర్షం వ్యక్తం చేసారు.



### ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ అందించేంతవరకు

## ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం

**టీడీపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి**


**వేముల మే 20సూర్య న్యూస్** వేముల మండలం కేకే కొట్టాల గ్రామం వద్ద ఉన్న టైలింగ్ పాండ్ ను మంగళవారం పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ టైలింగ్ పాండ్ ఎత్తును పెంచేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని అయితే ప్రజలకు ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ అందించేంతవరకు కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందన్నారు. అలాగే అవసరమైతే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ని కూడా ఇక్కడికి రప్పించేందుకు కృషి చేస్తామన్నారు. వేముల మండలం కేకే కొట్టాల గ్రామం వద్ద ఉన్న టైలింగ్ పాండ్ ఎత్తును పెంచేందుకు యూసిఐఎల్ అధికారులు ప్రయత్నిస్తున్నారని నష్టపరిహారం మరియు ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ కింద బాధితులకు పునరావాసం కల్పించాలని అన్నారు. టైలింగ్ పాండ్ ను వెంటనే పునర్ నిర్మించకపోతే యురేనియం కర్మాగారం మూతపడుతుందని టైలింగ్ పాండ్ ఎత్తును వెంటనే పెంచకపోతే వర్షం నీరు ఎక్కువ రావడంవల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. త్వరలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా టైలింగ్ పాండ్ ను మరియు యురేనియం కర్మాగారాన్ని సందర్శిస్తారని తెలిపారు.



### దివ్యాంగ పిల్లల గుర్తింపు

## సర్వే కార్యక్రమం

**గోరంట్ల మే 20 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ నిర్వహిస్తున్న విలాంగ పిల్లల గుర్తింపు సర్వే కార్యక్రమాన్ని గోరంట్ల మండలంలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి గోపాల్ తెలిపారు,ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ నందు దివ్యంగా పిల్లలకు గుర్తింపు సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించడంజరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో భాగంగా సమ్మిళిత విద్యాబోధనఉపాధ్యాయులు ఉమాదేవి, సిఆర్ఎఫ్ హారున్ బాషా, పిటిఐ అరుణకుమారి, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు, అనంతరం మండల విద్యాధికారి గోపాల్ మాట్లాడుతూ... మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో దివ్యాంగ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వం ద్వారా అందుతున్న మౌలిక వసతులు, నాణ్యమైన విద్య తో పాటు మధ్యాహ్న భోజనం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.




## నేడు ప్రిపేర్ నెస్ యోగాపై అవగాహన

**రెంటచింతల మే 20 సూర్య న్యూస్ :** మండల స్థాయిలో ప్రిపేర్ నెస్ టు యోగాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎంపీడీవో సరోజినీ దేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెంటచింతల మండల కేంద్రంలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు నేడు ( బుధవారం) ప్రిపేర్ టు యోగాపై అవగాహన కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, నగర పౌరులు, ఎన్జీవోస్, పదవి విరమణ చేసిన ఉద్యోగులు మరియు ఉపాధ్యాయ, కార్మిక సంబంధిత ప్రజలు, పత్రికా ప్రతినిధులు పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# చౌడేశ్వరి కాలనీలో ఉత్తమ ప్రతిబా పురస్కారాల కార్యక్రమం

**గోరంట్ల మే 20 సూర్య న్యూస్** దాతల దాతృత్వం మరువలేనిదని ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ నాయకులు నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమ తులను అందజేయడం అభినందనీయం అన్నారు, ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ నందు పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన దేవాంగ తొగట నేత కార్మికుల పిల్లలకు ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఉత్తమ ప్రతిబా పురస్కారాల కార్యక్రమాన్నినిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థుల కు పెద్ద బాలశిక్ష, డిక్షనరీ , భగవద్గీతలనుబహూకరించి మెమెంటోలతోసత్కరించారు, ఈ కార్యక్రమం నిర్వహిం చేందుకు నిత్యశ్రీ జ్యువెలర్స్ నిమ్మల శ్రీధర్, ఆగిసం నాగ రాజు వార్డు మెంబర్, వట్టి వెంకట రమణ ,కట్టా నారాయణ భార్గవ్ ఆర్థిక సహకారం అందించడంజరిగిందన్నారు, పదవ తరగతి, ఇంటర్ ఉత్తమ మార్కులు సాధించిన పిల్లల సన్మానానంతరము ఆర్థిక సహకారము అందించిన దాతలకు శాలువా పూలహారంతో సత్కరించారు, అలాగే అల్పాహారము ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమం ను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,శ్రీ దేవాంగం జగదీశ్వర, తెలుగు పండిట్ కెంపుల నాగభూషణ, తెలుగు పండిట్ విజయ నాయక్ ,కెంపుల చంద్రమోహన్ తో పాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు, ఈ సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహణలో చౌడేశ్వరి కాలనీలో ఉండే సాఫ్ట్వేర్ ఇంజనీర్స్ విజయ్, గణేష్ ,హరి,భార్గవ్ ,హరినాథ్ ,శ్రీనాథ్ ,రాజేష్ ,,సింధు ,ఉషా, కిరణ్, నిమ్మల కిష్ట, మంజు ,గిరీష్ ,ఉదయ్ కుమార్, హరిబాబు తదితరులు విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరిస్తూ 23 వేల రూపాయలు ఆర్థిక సహకారము అందించడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# సీఎం సహాయనిధి పేదల పాలిటి వరం

**సామినేని ఉదయభాను**

**ఎన్టీఆర్ బ్యూరో మే 20సూర్య న్యూస్** సీఎం సహాయనిధి పేదల పాలిటి వరం అని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. అనారోగ్య



కారణాలతో చికిత్స అనంతరం సీఎం సహాయనిధి (%జవీ=ఖీ%) కి దరఖాస్తు చేసుకున్న ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి గ్రామానికి చెందిన మూరుమురి రవి కృష్ణ కి జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సిఫారసు మేరకు జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సిఎం కొణిదల పవన్ కళ్యాణ్ సహకారంతో మంజూరైన రూ.1,09,000/- (లక్ష తొమ్మిది వేలు) విలువైన %జవీ=ఖీ% చెక్కును అందజేశారు.అనంతరం ఉదయభాను మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భరోసా కల్పిస్తుందని, వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా లబ్దిదారుడు ముఖ్య కి ఈ సహాయం అందించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరంనకు

# విశేష స్పందన

**తారక్ చేయూత చారిటబుల్ ట్రస్ట్, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు**





**ధర్మవరం మే 20 సూర్య న్యూస్:** పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణములో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరమునకు విశేష స్పందన రావడం జరిగిందని తారక్ చేయుత చారిటబుల్ ట్రస్టు, జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు అంకె రామాంజనేయులు ఉపాధ్యక్షులు వెంకటేష్, తుకారాం, ముత్యాలు, రమేష్, నవ కుమార్, వేణుగోపాల్, గురునాథ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ నందమూరి తారకరామారావు జన్మదినం సందర్భంగా ఈ మెగా రక్తదాన శిబిరమును నిర్వహించడం మాకెంతో ఆనందదాయకంగా ఉందని తెలిపారు. రక్తదానం చేసిన వారికి ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కలదు అని వారు తెలిపారు. ఇప్పటికే తారక్ చేయుత చారిటబుల్ ట్రస్టు, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరానికి 44 మంది రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ రక్తదాన శిబిరం విజయవంతం చేసినందుకు పేరుపేరునా వారు కృతజ్ఞతలను తెలియజేశారు.

## పుట్టినరోజు సందర్భంగా అభాగ్యులకు

# అన్నదాన కార్యక్రమం

**ధర్మవరం మే 20 సూర్య న్యూస్** ధర్మవరం పట్టణం కి చెందిన రజిని ట్రస్టు, రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో జింక దర్శిని, పుట్టినరోజు సందర్భంగా ధర్మవరం పేదల పాలట



పెన్నిధి ప్రభుత్వ ఆసుపత్రి నందు అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మా మిత్రులు జింక ప్రవీణ్ వారి కుమార్తె జింక దర్శిని, పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్,మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు సమాజ సేవకులు కేతా లోకేష్, మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు9391553146, 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, సమాజ సేవకులు కేతా లోకేష్, తాతయ్య, కన్నా వెంకటేష్,నాగ రాజు, జయ ప్రకాష్, చంద్రశేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో

# డొక్కా సీతమ్మ క్యాంటీన్

**పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పేదలకు అన్నదానం**

**జగ్గంపేట మే 20 సూర్య న్యూస్:** పట్టణం లో పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ




భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. గత సార్వత్రిక ఎన్నికలు అనంతరం పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తిగా తీసుకుని తుమ్మలపల్లి రమేష్ నిర్విరామంగా జగ్గంపేటలో ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని తుమ్మలపల్లి రమేష్ హాజరై అన్నదానాన్ని ప్రారంభించి పేదలకు వడ్డించారు అనంతరం జనసేన నాయకులు మాట్లడుతూ ఆకలి అన్నవారికి లేదు అనకుండా అన్నం పెట్టిన అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరుతో రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ గారు అనేక కార్యక్రమాలు నిర్వహించారని వారిని మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ స్ఫూర్తిగా తీసుకుని ఎన్నికల అనంతరం నుండి పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో రమేష్ తన సొంత నిధులతో ఈ కాంటీన్ నిర్వహిస్తున్నారని , నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటకు సదూర ప్రాంతాల నుంచి ప్రజలు పలు అవసరాల నిమిత్తం వస్తుంటారని అలాంటి వారు భోజనం కోసం ఇబ్బంది పడకూడదని రమేష్ ఈ క్యాంటీన్ ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేబర్ చట్టాలు రద్దుచేసి, రైతులకు....

# గిట్టుబాటు ధరలను కల్పించాలి - సిఐటియు డిమాండ్

**హొళగుంద మే 20 సూర్య న్యూస్:** లేబర్ చట్టాలు రద్దుచేసి రైతులకు గిట్టుబాటు ధరలను కల్పించి రైతు వ్యతిరేక విధానాలను వెంటనే మానుకోవాలని దేశవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో రైతు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసనను తెలుపుతూ తహసిల్దారు నిజాముద్దీన్ కు అవినీతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి వెంకటేష్ నాగరాజు లో మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వంలో 1926 నుండి నీటి వరకు కార్మిక చట్టాలు సాధించుకున్నారని ఈ చట్టాల ద్వారా కార్మికులు ప్రయోజనాలు పొందుతున్నారని అన్నారు. అయితే దేశంలో బిజెపి ప్రభుత్వం చట్టాల నుండి 29 చట్టాలు కుదింపు చేసి వాటిని కూడా నాలుగు లేబర్ చట్టాలుగా పార్లమెంటులో తీర్మానం చేయటం దేశవ్యాప్తంగా ఉద్యోగ కార్మిక సంఘాల ముక్తకంఠంగా వ్యతిరేకిస్తున్నాయి అలాంటి వాటిని వెంటనే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకొని రక్షణగా,



మరియు వారికి కనీస వేతన చట్టాలను తీసుకువచ్చి కార్మికులకు భద్రత ఇవ్వాలని, వేతన సవరణ చట్టం కింద నేటి నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా వేతనం 26,000 ఇవ్వాలని శ్రామిక మహిళలకు చట్టాలలో సౌకర్యాలు కల్పించి గ్రాచ్యూటీ పెన్షన్ సౌకర్యం సమకూర్చాలన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రైతులకు నల్ల చట్టాలను తీసుకువచ్చి నిండా ముచ్చుతోందని, కార్పొరేట్లకు ఇస్తున్న సదుపాయాలు కూడా రైతులకు కల్పించడం లేదని మండిపడ్డారు. కావున రైతులకు మద్దతు ధర ఇవ్వాలని ఎరువుల ధరలను తగ్గించి, రైతుల పండించిన పంటలను ప్రభుత్వమే తీసుకునేలా మార్కెట్లలో దళారీ వ్యవస్థను నిర్మూలించి రైతులకు ప్రత్యేక బడ్జెట్ను కేటాయించి ఉపాధి హామీ కూలీలకు సైతం బడ్జెట్ కేటాయించి వారి సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామాంజనేయులు రైతు సంఘం నాయకులు కిష్టప్ప రవి వీఆర్ఏ మౌలాలి సోమలింగ హమాలి నాగరాజు ఈరన్న సిద్ధి లింగ గాదిలింగ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి గట్టన్న గారి

# నాగరాజు మృతి

**సి బెళగల్ మే 20 సూర్య న్యూస్ :** మండలంలోని బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో విద్యుత్ పనుల నిమిత్తం పోలకల్ గ్రామానికి చెందిన గట్టన్న గారి తిరుపాలు గారి,కుమారుడు






గట్టన్న గారి నాగరాజును, విద్యుత్ కాంట్రాక్టర్ శేఖర్ కరెంట్ తీగలను లాగడానికి ఎవరు లేరు నీకు డబల్ కూలి ఇస్తానని గట్టన్న గారి నాగరాజును బలవంతంగా పనికి తీసుకువెళ్లారు. కాంట్రాక్టర్ శేఖరు గూడూరు పరిధిలో ఉన్న పొన్నకల్ గ్రామ నివాసి గౌండ బాషా పొలంలో కరెంటు తీగలు లాగడానికి నాగరాజును తీసుకువెళ్లారు.అయితే ఈ గౌండ బాష పొలము పొన్నకల్ సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా అవుతుంది. అయితే లైన్మెన్ చంద్ర గూడూరు సబ్ స్టేషన్ నుండి ఎల్ సి తీసుకోకుండగ, బ్రాహ్మన్దొడ్డి గ్రామంలో కల విద్యుత్ సబ్స్టేషన్లో ఎల్ సి తీసుకోవడం వలన కరెంటు తీగలు లాగుతున్న గట్టన్న గారి నాగరాజు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందారు.సదరు విషయాన్ని సి బెలగల్ ఎస్సై పరమేష్ నాయక్కు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.

# టీడీపీ మహానాడు ను జయప్రదం చేయండి

**38 వార్డ్ ఇంచార్జ్ దే రెడ్డి శివనాగిరెడ్డి**

**నంద్యాల మే 20 సూర్య న్యూస్:** జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆధ్వర్యంలో నంద్యాల నియోజకవర్గ లో ఏర్పాటుచేసిన మినీ మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం



పార్టీ సీనియర్ నాయకులు 38వ వార్డు ఇంచార్జ్ దే రెడ్డి శివ నాగిరెడ్డి పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీ స్థాపించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పని చేసారని పెద్దాయన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంటిన్యూ చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ అంటేనే పేదల పార్టీ అని తెలిపారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన శుభ సందర్భంగా రాయలసీమ ప్రాంతంలోని కడప నగరంలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరిగే మహానాడు సభలకు నంద్యాల నియోజకవర్గం టిడిపి నాయకులు శ్రేణులు ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఈ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయ్యాలని కోరారు.

## విశ్రాంత ప్రిన్సిపల్ అన్నారెడ్డి బాలిరెడ్డి నేత్రదానం

**పులివెందుల మే 20సూర్య న్యూస్:** పట్టణం చిన్నన్న రూమ్ లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ అన్నారెడ్డి బాలిరెడ్డి (82 సంవత్సరాలు) మంగళవారం మరణించడం తో



అయన భార్య వెంకట లక్షుమ్మ, కుమారులు దామోదర్ రెడ్డి, శరత్ చంద్ర రెడ్డి, కుమార్తె పూర్ణిమ జ్యోష్న, కోడళ్ళు రూప్ సుమన, సుచిత లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని నివాసం వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో బాధ పడుతున్న అంధుల కు చూపు ఇచ్చి అంధ రహిత సమాజం గా నిర్మించేందుకు ప్రతి ఒక్కరు నేత్రదానం పై అవగాహనా కలిగి 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు విశ్రాంత సైనికులు గంగిరెడ్డి, గోపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రవిచంద్ర రెడ్డి, భూపాల్ రెడ్డి, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్

# రద్దు చెయ్యాలి

**కుక్కునూరు మే 20 సూర్య న్యూస్** కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేసి,కార్మికులకు కనీస వేతనాలు అమలు చెయ్యాలని సిఐటియు కుక్కునూరు మండల కార్యదర్శి యర్నం




సాయికిరణ్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. మంగళ వారం నాడు సిఐటియు అఖిల భారత కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలో కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ, మన దేశంలోని పెట్టుబడు దారులు ప్రయోజనం కోసం మోడీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్స్ తీసుకువస్తుంది అని విమర్శించారు. లేబర్ కోడ్స్ వలన పని ప్రదేశంలో కార్మికులకు రక్షణ,ఆరోగ్య భద్రత, పని గంటలు,వారాంతపు సెలవలు,లీవులు తదితర హక్కులు కోల్పోతారు అని, కొత్తగా పెట్టె ఫ్యాక్టరీలు తాము అనుకున్నంత కాలం కార్మికుల చట్టాలు అమలు కాకుండా నిరోధించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వస్తుంది ,కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను రద్దు చేసి, స్కీమ్ వర్కర్స్ కి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, లారీ,హమాలి,ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, భవన,నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చెయ్యాలని, స్కీమ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సాయికిరణ్ డిమాండ్ చేశారు. లేదంటే జూలై 9వ తేదీన జరిగే దేశ వ్యాప్త పెద్ద ఎత్తున ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు, సిఐటియు మండల ఉపాధ్యక్షులు కారం రాజేశ్వరి, నాయకులు మహమ్మద్ వలిపాషా, పాముల అన్నపూర్ణ, నాగలక్ష్మి, రమణ,నిర్మల వెంకటేశ్వర్లు,ఓగిరాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం జరిగితే స్పదిస్తారా..!

**చౌడేపల్లి మే 20 సూర్య న్యూస్ :** మండలం లోని చారాల గ్రామ పంచాయతీ చాలాకాలం యస్సి కాలనీ సమీపంలో గల బోర్ వెల్ రూము వద్ద ప్రమాదకర పరిస్థితిలో ట్రాన్స్ ఫార్మర్.గ్రామానికి కూత వేటు దూరంలోనే బోర్ వెల్ రూము ఉంది.అక్కడికి ప్రతిరోజు



మంచినీరు వదలడానికి వెళ్తుంటారు,వస్తుంటారు.ఐతే ఊరు కోసం ఏర్పాటు చేసిన సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్,అలాగే బోరు కోసం ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్,రెండింటి చుట్టూ ముళ్ళచెట్లు పెరిగాయి,తిప్పతీగ లు విద్యుత్ వైట్లకు పెనవేసుకుందామా వద్దా అని చూస్తున్నాయి.ఒకవేళ అవి గనుక పెనవేసుకుంది ఏ కథకంచికే చేరుతుంది.కావున సంబంధిత అధికారులు ముళ్ళు కంపలు,తిప్పతీగలు తీగలు పై అల్లుకోక మునుపే తొలగించాల్సిన అవసరం ఉంది.అంతే కాకుండా ఇదే ట్రాన్స్ ఫార్మర్ కు దాదాపు మూడు వందల మీటర్ల కేబుల్ వేశారు.కేబుల్ వైర్లుకూడా చేతికందే ఎత్తులో ఉన్నాయి.ఈ విషయమై విద్యుత్ అధికారులకు ఇదివరకే రెండుమూడు పర్యాయాలు తెలియజేయడం జరిగింది.ఐనా సదరు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం గమనార్హం.ఇకనైనా విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్ ఫార్మర్ చుట్టుప్రక్కల ముళ్ళు కంపలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# వీర హనుమాన్ శోభాయాత్ర విజయవంతం చేయండి

**నంద్యాల మే 20 సూర్య న్యూస్ :** గత 8 సంవత్సరాలు గా హనుమాన్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ నంద్యాల వారి ఆధ్వర్యంలో జరిగే వీర హనుమాన్ శోభాయాత్ర ను విజయవంతం చేయాలని నగర అధ్యక్షులు వెంకట సుబ్బయ్య పిలుపునిచ్చారుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హనుమంతుని తలచిన వెంటనే సకల భయాలు తొలగించి విజయం చేకూరుస్తాడని అటువంటి అంజనీ పుత్రుని జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా జరిగే శోభాయాత్ర ఈ సంవత్సరం అత్యంత వైభవోపేతంగా జరుపబోతున్నామని తెలిపారు. శోభాయాత్ర సహ ప్రముఖ్ యర్రగుంట్ల రాం ప్రసాద్ మాట్లాడుతూ 22 వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటలకు శోభాయాత్ర టెక్కె మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభమై ఆద్యంతం కోలాట చెక్క



భజనలతో హనుమ వేషధారణలతో మరియు దైవ భక్తి పాటలతో హనుమంతుని విగ్రహ ఊరేగింపుతో సాగుతుందని తెలిపారు.బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్ మాట్లాడుతూ హైందవ శంఖారావం హిందూ సమాజంలో నింపిన స్ఫూర్తికి కొనసాగింపుగా అత్యంత భారీ సంఖ్యలో హనుమ భక్తులు పాల్గొనే ఈ శోభాయాత్ర లో నంద్యాల నగర వాసులు కుటుంబ సమేతంగా పాల్గొని హనుమంతుని కృపకు పాత్రులు కాగలరని అన్నారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ శేష సాయి,కమ్మయ్య,మోహన్, కిరణ్ చింతలపల్లె వాసు, హిమ శేఖర్, వెంకట సుబ్బారెడ్డి తదితర కార్యకర్తలు పాగొన్నారు.

సూర్య



# అంబరాన్నంటిన మినీ మహానాడు సంబరాలు

**జగ్గయ్యపేట మే20 సూర్య న్యూస్ :** స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో శుభమస్తు ఫంక్షన్ హాల్లో మంగళవారం జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మినీ మహానాడు ను శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పతాకా విష్కరణ చేసి నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆపరేషన్ సింధూర్ లో అమరులైన వీర జవాన్ మురళి నాయక్ కు, పహల్గాం ఉగ్రదాడిలో అమరులైన దేశ పౌరులకు నివాళులర్పించడంతోబాటు గత సంవత్సర కాలంలో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించి అమరులైన కార్యకర్తలకు కూడా నివాళులర్పించారు. నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో నూతనంగా ఎన్నిక కాబడిన గ్రామ, పట్టణ, వార్డు, మండల అధ్యక్షులచే ప్రమాణ స్వీకారం చేయించారు. నియోజకవర్గ ముఖ్య అంశాలను అభివృద్ధి, సంక్షేమంపై వక్తలు మాట్లాడారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని),ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ,పార్టీ పరిశీలకులు దొంతు చిన్న నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేస్తూ చేసిన తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది ఈ మహానాడు సందర్భంగా మాజీ మంత్రి,ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం జన్మదినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ పోలంపల్లి ఎత్తిపోతల పథకం, కంచల వేదాద్రి ఎత్తిపోతల పథకానికి నెలకొన్న సమస్యలు పరిష్కారానికి రెండు నెలల్లో బడ్జెట్ రిలీజ్ అవుతుందని అన్నారు..ప్రభుత్వ కళాశాలకి డిపిఆర్ సిద్ధం అయింది త్వరలోనే ప్రభుత్వ కళాశాల జగ్గయ్యపేటకు రానుందని తెలిపారు.జగ్గయ్యపేట, నందిగామలో ఇండస్ట్రియల్ క్లస్టర్ రాబోతుంది.రాజధాని అమరావతికి దగ్గర్లోనే నందిగామ, జగ్గయ్యపేట ఉండటం వలన అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతుందని అన్నారు.వైసీపీ పాలనలో వ్యవస్థలు ధ్వంసం అయినాయని అన్నారు.ఎన్నో ఇబ్బందులున్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాల అమలులో రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## కర్నూలు-విజయవాడ మధ్య...

# జులై 2 నుండి విమాన సర్వీసు ప్రారంభం..

### రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**కర్నూలు మే20సూర్య న్యూస్:** కర్నూలు నుండి విజయవాడకు జులై 2వ తేదీ నుండి విమాన సౌకర్యం ప్రారంభమవుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలి పారు. ప్రస్తుతానికి సోమవారం, బుధవారం, శుక్రవారాల్లో ఈ సర్వీసు నడుస్తుందన్నారు. త్వరలో ప్రతి రోజూ ఈ విమాన సర్వీసు నడుపుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసు అందుబాటులోకి రావడం శుభపరిణామం అన్నారు. ఓర్వకల్లు పారిశ్రామికాభివృద్ధిలో విమాన సర్వీసు ఎంతో కీలకమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును పలుమార్లు కలిసి ఈ విషయంపై చర్చించినట్లు ఆయన గుర్తుచేశారు. అడిగిన వెంటనే దీనిపై స్పందించి విమాన సర్వీసు అందుబాటులోకి తీసుకువచ్చిన కేంద్ర మంత్రికి కర్నూలు జిల్లా ప్రజల తరుపున మంత్రి టి.జి భరత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.





## కేటాయించిన సమయంలోగా....

# రీ సర్వేను పూర్తి చేయండి

### ఆర్డీవో కిడారి సందీప్ కుమార్

**సి.బెలగల్ మే 20 సూర్య న్యూస్** మండలంలోని బ్రాహ్మణదొడ్డి గ్రామంలో సర్వేనెంబర్ 119పొలంలో జరుగుతున్న రీసర్వే పనులను కర్నూలు ఆర్డిఓ కిడారి సందీప్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆర్డీవో మాట్లా డుతూ రీసర్వే పనులను కేటా యించిన సమయంలోగా పూర్తిచేయాలని, సర్వే జరు గుతున్న పొలాల రైతుల యొక్క పట్టాదారు పాసు పుస్తకాలను మరియు రిజి స్ట్రేషన్ పత్రాలను పరిశీ లించి, కొలతల ప్రకారం హద్దులను ఏర్పాటు చేయా లని మండల రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. సర్వే చేసే రైతులకు ముందుగానే నోటీసులను కచ్చితంగా అందించాలని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ పురుషోత్తముడు ,సర్వే డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర్లు ,మండల సర్వే నాగభూషణం ,గ్రామ సర్వేయర్ రాజశేఖర్ ,గ్రామ వీఆర్వోలు మంజీరా, రమణ తదితరులు, బ్రాహ్మణ దొడ్డి సరిహద్దులోని రైతులు పాల్గొన్నారు.





## చికిత్స పొందుతూ...

# యార్లగడ్డ ముసలయ్య మృతి

**కోనసీమ/ఆత్రేయపురం మే 20 సూర్య న్యూస్:** మంటలు అద్దుకుని చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలం పేరవరం గ్రామానికి చెందిన యార్లగడ్డ ముసలయ్య తండ్రి పేరు వీరయ్య వయసు78 సంవత్సరాలు ఆదివారం తన ఇంట్లో వంట చేస్తూ ఉండగా, పక్కనే ఉన్న గ్యాస్ పొయ్యి లీకయ్యి మంటలు చెలరేగాయి అన్నారు. అయితే శరీరం కాలిపోయి గాయాలైన ముసలయ్యను అతని కుమారుడైన యార్లగడ్డ వీర రాజు రాజమండ్రి గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యం నిమిత్తం చేర్పించగా,చికిత్స పొందుతూ 19 సోమవారం సాయంత్రం 6 గంటలకు చనిపోయినట్లు అతని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

# లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులకు ఉరితాళ్ళు

### స్కీమ్వర్కర్లకు చట్టబద్ధ మైనహక్కులు కల్పించాలి....సిఐటియు ఆధ్వర్యంలో మానవహారం

**చర్ల మే 20 సూర్య న్యూస్:** కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక హక్కులకు ఉరితా ళ్ళువంటివని వాటి అమలు నుఅడ్డుకునేందుకు దేశవ్యాప్త పోరాటాలు సాగుతున్నాయని అందులోభాగంగా జాతీయ కార్మికసంఘాల పిలుపు మేరకు సిఐటియు ద్వర్యంలో చర్లలో ర్యాలీ చేసి మానవ హారంనిర్వహించారు.ఈసందర్భంగా సిఐటియు మండల నాయకురాలు విజయశీల అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు మండలకన్వీనర్ పాయంరాధా కుమారి, రైతుసంఘం మండలకార్యదర్శి మచ్చారామారావు మాట్లారు.. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను లేబర్ కోడుల అమలు ద్వారా కేంద్ర బిజెపి ప్రభుత్వం బలహీన పరుస్తుం దని విమర్శించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలలో కార్మికులకు అనుకూలంగా ఉన్న అనేక అంశాలను నూతనంగా తెచ్చిన లేబర్ కోడుల్లో కేంద్ర ప్రభుత్వం తొలగించిందని పేర్కొన్నారు. శ్రమ దోపిడీని తీవ్రతరం చేయడం, యాజమాన్యాలకు లాభాలు సమకూర్చి పెట్టడం, కార్మిక హక్కులను బలహీన పరచటమే లేబర్ కోడుల సారాంశంగా ఉందని సంఘా ల నేతలు విమర్శించా రు.దేశంలో కోటిమందికి పైగా వున్న స్కీమ్ వర్కర్లకు చట్టబద్ధ మైనహక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు . స్కీమ్ వర్కర్లకు వేతనభద్ర త ,ఉద్యోగభద్రత లేదని అవేదనవ్యక్తంచేశారు.సూప్రీమ్ కోర్టుతీర్పు ఇచ్చిన ప్పన టికి అంగన్ వాడిసిబ్బందికి గ్రాట్యూటిచట్టం అమలు చేయటం లేదన్నారు.లేబర్ కోడ్ లు అమలులోకి రాకముందే దేశంలోని బడా కార్పొరేట్ కంపెనీల అధినేతలు వారానికి 90 గంటలు పని ఉండాలని ప్రభుత్వం మీద ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. పని గంటల పెంపు కార్మికులను మరింత దోపిడీకి , అణిచివే తకు గురి చేస్తుంద ని ,మనిషిజీవనవిధానాన్నిదెబ్బ తీస్తుందని అన్నారు.ఇది దేశం యొక్క ప్రగతికి తీవ్ర ఆటంకంగా మారుతుందని కార్మిక నేతలు పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో విడుదల చేసిన ఆర్థిక నివేదిక ప్రకారం దేశంలో కార్మికుల యొక్క నిజ వేతనాలు తగ్గిపోయాయని, ప్రజల కొనుగోలు శక్తి గణనీయంగా పడిపోయిందని నివేదిక తేట తెల్లం చేసిందని తెలిపారు. వేతన భద్రత, ఉద్యోగ భద్రత ,సామాజిక భద్రత కోసం సార్వత్రిక సమ్మెను కార్మిక వర్గం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం 26,000 అమలు చేయాలని ,అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలని నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని, నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయాలని, కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో జాతి సంపద మొత్తాన్ని కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాలకు ప్రకృతి వనరులు, ప్రభుత్వ రంగం కనుమ రుగ య్యే ప్రమాదం ఏర్పడిందని దీన్ని ప్రతిఘటించేందుకే సార్వత్రిక సమ్మె చేస్తున్నామని సంఘాలు ప్రకటించా యి . ప్రభుత్వ రంగం బలహీన పడితే సామాజిక న్యాయానికి తూట్లు పడతాయని బలహీనవర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు కనుమరుగవుతాయని నేతల పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా మండల నాయకులు పామరు బాలాజి, రైతు సంఘం నాయకులునవీన్,వ్యవసాయకార్మికసంఘంనాయకుల దొడ్డిహరినాగవర్మ, డివైఎఫ్ఐ నాయకులు పాముల సాంబ సిఐటియు నాయకులు నిరోష, హైమావతి, లక్ష్మి,త్రివేణి, సావిత్రి,ఉష,హైమ,సుభద్ర తదితరులు పాల్గొన్నారు.






# ఆశా వర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలంటూ ర్యాలీ



**జగ్గంపేట మే 20సూర్య న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లు తమకు సరైన న్యాయం చేస్తూ వారికి అనుసానందంగా డిమాండ్లను నెరవేర్చాలని సిహెచ్ మంగ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లుర్యాలీ మంగళవారం నిర్వహించారు. జగ్గంపేట మండలంలోని రాజపూడి లో నిర్వహించిన ర్యాలీ అనంతరం డిమాండ్ లైన లేబర్ కోడ్ను రద్దు చేయాలని ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని వారు కోరారు. అలాగే కనీస వేతనాలు సమకూర్చాలని జాబ్స్ ప్రభుత్వమే భర్తీ చేయాలన్నారు. ప్రతి మీటింగుకు సంబంధించి టి ఏ డి ఏ లు ఇస్తూ ఆశా వర్కర్లకు సంబంధించిన పనులే చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కార్మికులకు హానికరమైన లేబర్ కోడ్స్ చట్టాలను

# వెంటనే రద్దు చేయాలి

**ఎన్టీఆర్ బ్యూరో మే 20సూర్య న్యూస్ :** కార్మికులకు హానికరమైన నాలుగు లేబర్ కోడ్స్ చట్టాలను వెంటనే రద్దు చేయాలి ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండల కేంద్రంలో దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా మంగళవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటి మండల కార్యదర్శి బి.రాము మాట్లాడుతూ.బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న చట్టాలను నేడు స్వతంత్ర భారతంలో బ్రిటిష్ వారి కంటే దుర్మార్గంగా మోడీ ప్రభుత్వం పరిపాలిస్తుందని యజమానులకు కట్టు బానిసలుగా కట్టబెట్టే కార్మిక చట్టాలను మార్పు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందని వెంటనే లేబర్ కోర్స్ ను రద్దు చేయాలని,మత విద్వేషాలు రెచ్చగొడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కార్పొరేట్లకు దోచి పెట్టే విధానాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి.నాగేశ్వరీ, జి.ఉమా,ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు వై.వేంకటేశ్వర్లు, కిరణ్ కుమారీ,జానకి, సైదమ్మ ,సుజాత,శైలజా,జ్యోతి,లలితకుమారి,ధనలక్ష్మి, శివాకుమారి, సునీత, తదితరులు పాల్గొన్నారు.




## చిన్నారిని ఆశీర్వదించిన జిల్లా అధ్యక్షులు

# పిన్నెల్లి రామకృష్ణారెడ్డి


**మాచర్ల మే 20 సూర్య న్యూస్ :** పట్టణంలోని 8 వ వార్డుకు చెందిన వైకాపా కార్యకర్త వాడపల్లి గురవయ్య కుమార్తె స్వాతి పుష్పలంకరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం చిన్నారి స్వాతిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భువనేశ్వరిని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన

# ఎస్సీ కమిషన్ చైర్మన్


**కొవ్వూరు మే 20 సూర్య న్యూస్ :** ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన మాజీ మంత్రి జవహర్ ఉండవల్లిలో నారా భువనేశ్వరి ని మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు.ఈ సందర్భముగా మంగళవారం ఉదయం ఉండవల్లిలో ఉన్న చంద్ర బాబు గృహానికి వెళ్లి కృతజ్ఞతలు తెలపడానికి ఎస్సి కమిషనర్ చై ర్మన్ కుటుంబ సమేతంగా వెళ్లి చంద్రబాబు నాయుడు భువనేశ్వరి మరియు వారి కుటుంబాన్ని కలిసి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆపదలో ఉన్నవారికి శ్రీరామ రక్ష సీఎం రిలీఫ్ ఫండ్

### ఎమ్మెల్యే జులకంటి బ్రహ్మానందరెడ్డి


**పల్నాడు/వెల్దుర్తి మే 20 సూర్య న్యూస్ :** ఆపదలో ఉన్నవారికి శ్రీరామ రక్షలా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపకరిస్తుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో ఉన్న 34 మంది లబ్ధిదారులకు రూ. 39 లక్షలు 93 వేల 320 విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉండి.., ఆసుపత్రి బిల్లులు కట్టలేని పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వారి కుటుంబాలకు ఎంతగానో సహాయపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పలు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



# మైలవరంలో ఘనంగా మినీ మహానాడు

### గజమాల తో ఎమ్మెల్యే కు స్వాగతం పలికిన లంక లితీష్, తెలుగుదేశం కుటుంబ సభ్యులు

**ఎన్టీఆర్ బ్యూరో మే 20సూర్య న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో మినీ మహానాడు శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ వి ఎస్ కళ్యాణమంటపం లో మినీ మహానాడు కార్యక్రమం మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. మైలవరం తెలుగు యువత అధ్యక్షుడు లంక లితిష్ బైక్ ర్యాలీ నిర్వహించి, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కి ఘన స్వాగతం పలికినారు.సభ ప్రాంగణం కి చేరుకున్న ఎమ్మెల్యే వసంత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి మినీ మహానాడు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కార్యకర్తల ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని దేశ ప్రజల కు చాటి చెప్పిన పార్టీ తెలుగు దేశం పార్టీ అని,కార్యకర్తలతో బలంగా ఉన్నా పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు.కార్యకర్తలు క్రమశిక్షణ, చిత్త శుద్ధి కి మారు పేరు కలిగిన పార్టీ ఏదయినా ఉంది అంటే ఒక్క తెలుగుదేశం పార్టీ అన్నారు. అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీ పేరు నలుదిశలా వ్యాపించేలా ప్రతి ఒక్క కార్యకర్త కలసి పని చెయ్యాలియని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో టీడీపీ కుటుంబ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు,పార్టీ అభిమానులు,తెలుగు యువత, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# లేబర్ కోడ్ రద్దు చేయాలి

..సీఐటీయూ నిరసన

**జగ్గయ్యపేట మే20 సూర్య న్యూస్ :** కార్మికులకు శాపంగా మారిన లేబర్ కోడ్ ను రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు మంగళవారం పట్టణంలోని



ఎన్టీఆర్ సర్కిల్ నుండి కమల సెంటర్ మీదుగా బలుసు పాడు రోడ్డు నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు మండల సిఐటియు ఆధ్వర్యంలో నిరసన, ధర్నా కార్యక్రమం చేపట్టారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల గౌరవ అధ్యక్షురాలు సోమోజు నాగమణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దొడ్డి దోవన ఈ లేబర్ కొడ్ లు రూపకల్పన చేసి ప్రవేశపెట్టిందని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన విధానాల్లో భాగంగానే కొడ్ లు తీసుకువచ్చారని తెలిపారు. వారి దోపిడీ యధేచ్ఛగా కొనసాగించి కార్మికుల శ్రమను దోచుకునేందుకు ఈ లేబర్ కొడ్ లు ఉపయోగపడతాయన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలు కనుమరుగుతాయన్నారు. పనిగంటలు పెరుగుదల, కట్టు బానిసలుగా మారతారని, బానిసత్వం పెరిగిద్దన్నారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత కనుమరుగవుతాయన్నారు. అందుకే లేబర్ కోడ్ లను రద్దుచేసి, తిరిగి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జూలై 9 సమ్మెకి సన్నద్ధం కావాలని, ఇప్పటినుంచే సమ్మె నోటీసులు అందజేయాలని కార్మికులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, సిఐటియు నాయకులు రావెళ్ల నాగశేషు, కోట రవికుమార్, దంతాల నరేంద్ర, వి వి రాంప్రసాద్, మున్సిపల్ వర్కర్ల యూనియన్ నాయకులు పారా ఎలకమ్మ, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్వాడి వర్కర్లు, పంచాయతీ వర్కర్లు, ప్రభుత్వ హాస్పిటల్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## యువకుడి ప్రాణాలు తీసిన ఈత సరదా

**కొవ్వూరు/చాగల్లు మే 20 సూర్య న్యూస్ :** కొవ్వూరు అసెంబ్లీ పరిధిలో ఉన్న చాగల్లు మండలంలోని దారవరం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది ఈ సందర్భంగా



సరదాగా ఈతకు వెళ్లిన యువకుడు మృత్యువాత పడ్డాడు ఈ సందర్భంగా దారవరం గ్రామానికి చెందిన రాకేష్ (17) యొక్క బంధువైన అంబటి కిరణ్ తో సోమవారం మధ్యాహ్నం కొవ్వూరు మండలం ఉన్న సీతంపేట ఆనకట్ట వద్ద గోదావరి లో స్నానానికి దిగాడు అక్కడ ప్రమాదవశాత్తు మునిగిపోయాడు ఈ సందర్భంగా అతని బంధువు బయటకు తీసుకువచ్చి స్థానికుల సహకారంతో హుటాహుటిన ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందాడు ఈ సందర్భంగా కుటుంబానికి ఆసరా అవుతాడు అనుకుంటే మృతి చెందటం అందరినీ కలిసి వేసింది అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## నేటితో ముగిసిన ఏపీ హాజీల హజ్ యాత్ర

**పులివెందుల మే 20 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముస్లిం సోదరులు పవిత్ర హజ్ యాత్ర విజయవంతంగా పూర్తి చేసుకుని రాష్ట్రానికి క్షేమంగా తిరిగి



రావాలని ఏపీ హౌస్ కమిటీ చైర్మన్ హస్సన్ భాష, డైరెక్టర్ షేక్.మహబూబ్ బాషా లు పేర్కొన్నారు. ఈనెల 12వ తేదీ నుండి హాజీల హజ్ యాత్ర కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో మొదలై నేటితో తెలంగాణలో ముగిసినట్లు వారు తెలిపారు. ఇకపై రాష్ట్రం నుంచి హజ్ యాత్రలకు బయలుదేరే హాజీలకు ఇతర రాష్ట్రాల నుండి కాకుండా మన రాష్ట్రంలోని కడప, విజయవాడలో హజ్ హౌస్ మొదలుపెట్టి హాజీలను హజ్ యాత్రలకు పంపిస్తామని మైనారిటీ మినిస్టర్ ఎస్ఎండి ఫరూక్, ఏపీ ప్రభుత్వ మైనారిటీ సలహాదారులు షరీఫ్ హాజీలకు మాట ఇచ్చారు. అనంతరం హజ్ యాత్రకు వెళ్లే హాజీలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారి ప్రయాణానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి వారిని సాగనంపిన డైరెక్టర్ల ను, కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## విశ్రాంత ప్రిన్సిపల్... అన్నారెడ్డి బాలిరెడ్డి నేత్రదానం

**పులివెందుల టౌన్ మే 20సూర్య న్యూస్** పట్టణం లో చిన్నన్న రూమ్ లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ అన్నారెడ్డి బాలిరెడ్డి (82 సంవత్సరాలు)



మంగళవారం మరణించడం తో అయన భార్య వెంకట లక్షుమ్మ, కుమారులు దామోదర్ రెడ్డి, శరత్ చంద్ర రెడ్డి, కుమార్తె పూర్ణిమ జ్యోష్న, కోడళ్ళు రూప్ సుమన, సుచిత లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని నివాసం వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో బాధ పడుతున్న అంధుల కు చూపు ఇచ్చి అంధ రహిత సమాజం గా నిర్మించేందుకు ప్రతి ఒక్కరు నేత్రదానం పై అవగాహనా కలిగి 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు విశ్రాంత సైనికులు గంగిరెడ్డి, గోపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రవిచంద్ర రెడ్డి, భూపాల్ రెడ్డి, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.


# నేటి నుండి హనుమాన్ జయంతి వేడుకలు ప్రారంభం

### హనుమాన్ జయంతి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి:పూజారి వడ్ల ప్రహ్లాద్దు

**తుగ్గలి మే 20 సూర్య న్యూస్** ఈనెల 22 వతేదిన హనుమాన్ జయంతి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు పూజారి







వడ్ల ప్రహ్లాద్దు తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన తుగ్గలిలో ఆయన మాట్లాడుతూ కిష్టాపురం శ్రీఆంజనేయ స్వామి జయంతి వేడుకలు బుధవారం నుండి వడ్ల కుటుంబం వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం వేకువ జామున వడ్ల కుటుంబం వారు కిష్టాపురం శ్రీఆంజనేయ స్వామి మూలమూర్తికి పంచాంభృత అభిషేకాదులు నిర్వహించి,నూతన పట్టువస్త్రాలు, ఆభరణాలు ధరింపజేసి,వివిధ రకాల పూలమాలలతో సుందరంగా అలంకరణ చేసి,తమలపాకుల పూజలు,అర్చనలు చేసి మంగళహారతి ఇచ్చి,భక్తులకు తీర్థప్రసాదల వితరణ గావిస్తారని ఆయన తెలిపారు. ఉదయం పది గంటలకు కళశోత్సవము కార్యక్రమం నిర్వహించి,భక్తులకు అన్నప్రాసద వితరణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సాయంత్రం కుంభోత్సవము,రథోత్సవము కార్యక్రమం నిర్వహించి,స్వామి వారి ప్రతిమను ట్రాక్టర్ పై వేంజేసి, తుగ్గలి గ్రామ ప్రధాన వీధులలో గ్రామోత్సవం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. రాత్రికి భజన పోటీలు నిర్వహిస్తామన్నారు. భక్తాదులు ఈ వేడుకలలో పాల్గొని, స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి, కిష్టాపురం శ్రీఆంజనేయ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

### కాసేపట్లో రిసెప్షన్..విద్యుత్ షాక్‌తో

## పెళ్ళికొడుకు మృతి

**మహబూబాబాద్ మే 20 సూర్య న్యూస్:** జిల్లా లో బయ్యారం మండలంలోని గౌరారం పంచాయతీ పరిధిలో కోడిపుంజుల తండలో విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ షాక్ తో



పెళ్ళికొడుకు ఇస్లావత్ నరేష్ (26) మంగళవారం మృతి చెందాడు. బయ్యారం ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఎన్టీఆర్ జిల్లా కంకి పాడు గ్రామంలో వధువు ఇంట్లో వివాహం చేసుకొని,వరుడు స్వగ్రామం బయ్యారం మండలం



కోడిపుంజుల తండాకు వచ్చి (రిసెప్షన్) ఏర్పాటు పనులలో నిమగ్నమై ఉండగా నీటి కోసం బావి వద్దకు వెళ్లి మోటారు ఆన్ చేసే క్రమంలో విద్యుత్ ప్రమాదానికి గురై ఇస్లావత్ నరేష్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు, బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. దీనితో ఆ గ్రామంలో విషాదం ఛాయలు అలుముకున్నాయి. వివాహం జరిగి 48 గంటలు గడవకముందే వరుడు విద్యుత్ ప్రమాదానికి గురై మరణించడంతో రిసెప్షన్ కు వచ్చిన బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కాళ్ళ పారాణి ఆరక ముందే భర్త మృతదేహాన్ని చూసి నవవధువు జాహ్నవి ప్రియ ఆపస్మారక స్థితిలోకి పోవడంతో హుటాహుటిన వైద్యం నిమిత్తం బంధువులు మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మహిళా మృతి

**కావలి మే 20 సూర్య న్యూస్** కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి ఓ మహిళ మృతి చెందిన ఘటన కావలి పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పట్టణంలోని





మద్దురుపాడు ప్రాంతానికి చెందిన రావినూతల సునీత అనే మహిళ పిల్లలు లేకుండా శాస్త్ర చికిత్స చేయించుకునేందుకు సోమవారం కావలి పట్టణంలోని ప్రభుత్వ వైద్య శాలకు వచ్చింది..అక్కడ డాక్టర్లు ఆమెకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చెయ్యగా...ఆపరేషన్ వికటించి ఆమె సోమవారం సాయంత్రం మృతి చెందారు... ఈ విషయంపై కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్ద మృతి చెందిన మహిళా కుటుంబ సభ్యులు బైఠాయించి సునీత ఎలా చనిపోయిందో చెప్పాలంటు డాక్టర్ నీ నిలదీశారు... కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసిన వైద్యురాలు రజిని అంతా సజావుగానే చేసామని తెలిపారు.. సజావుగా జరిగితే సునీత ఎలా చనిపోయింది అని ప్రశ్నించారు... ఆపరేషన్ లో పలు అనుమానాలు ఉన్నాయని సునీత కుటుంబ సభ్యులు వైద్యశాల వద్ద ఆందోళనకు దిగారు.. కావలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఉపాధి హామీ పనులను పరిశీలించిన

## ఏపీడి అల్లి పీరన్

**సి.బెళగల్ మే 20 సూర్య న్యూస్** మండలంలోని బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో పనిచేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కూలీల పనులను, ఎమ్మిగనూరు క్లస్టర్ ఏపీడి అల్లి పీరన్,పరిశీలించారు. ఏపీడి మాట్లాడుతూ





ప్రతి ఒక్కరు కొలతల ప్రకారం పనిచేస్తే 307 రూపాయల కూలి పొందుతారని. పొలము ఉన్న ప్రతి రైతు,పండ్ల తోటలు పెంచుకోవాలని,పొలములో ఫారం పాండ్స్ చేపట్టాలన్నారు, అనంతరం సచివాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ పై గ్రామస్తులు చేసిన ఫిర్యాదుపై విచారణ చేశారు, తదనంతరం ఎంపిడిఒ ఆఫీసులో ఏపీవో రామన్న, జెఈ రంగస్వామి,టెక్నికల్ అసిస్టెంట్లతో, కంప్యూటర్ ఆపరేటర్లతో, లేబర్ రిపోర్టు, జనరేట్ చేసిన పని దినాలు, ఫారం పాండ్స్, హార్టికల్చర్, కంపోస్ట్ పిట్స్, అంశాలపైన గ్రామపంచాయతీల వారిగా, టెక్నికల్ అసిస్టెంట్ వారిగా, సమీక్షించారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు

ఎన్టీఆర్ పుట్టినరోజుసందర్భంగా అన్న దానం కార్యక్రమం

**ధర్మవరం మే 20 సూర్య న్యూస్** రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్, మాట్లాడుతూ, దాసరి సత్య నారాయణ, సహకారంతో





జూనియర్ . ఎన్టీఆర్, పుట్టినరోజు వేడుకలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. తమ అభిమానం హీరో పుట్టినరోజు సందర్భంగా అన్న దానం కార్యక్రమం చేసారు. ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన అన్నదానం కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 70 మందికి పైగా భోజనలు ఏర్పాటు చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతం కావటానికి సహకరించిన, దాత సత్య నారాయణ, మిత్రులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంలో ఎన్టీఆర్ అభిమానులు మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ కు సినీ రంగం లో ఇంకా మంచి గుర్తింపు రావాలని కోరుకుంటూ , ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు, ఉదయ్ కుమార్, నాగ రాజు, సురేష్, జయ ప్రకాష్, శంకర, జయ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

### సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ నాయకులు గుర్రం విజయ్

**బూర్గంపాడు మే 20 సూర్య న్యూస్:** ప్రజల పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కరించ బడతాయని, హక్కులు సాధించుకోగలుగుతారని, సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ నాయకులు గుర్రం విజయ్ కుమార్, ఏఐకేఎంకేఎస్ జాతీయ నాయకులు ప్రసాద న్న పిలుపునిచ్చారు. సారపాక లో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా స్థాయి సదస్సు ముగించుకుని, మంగ ళవారం తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా ముఖ్య కార్యకర్త ల సమావేశం సంఘం జిల్లా కార్యదర్శి డి పున్నంచంద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. దేశంలో వ్యవ సాయ రంగంపై ఆధారపడిన గ్రామీణ ప్రాంత ప్రజానీకం, రైతు కూలీలు, అడవి పై ఆధారపడిన ఆదివాసీ గిరిజనుల, కార్మికుల, ఇతర పీడిత వర్గ ప్రజలు తాము పోరాడి సాధించుకున్న రాజ్యాంగ హక్కులను, ప్రజలకు ఉపయోగపడే చట్టాలను కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం యదేచ్ఛగా ఉల్లంఘిస్తూ, మరోపక్క బడా కార్పొరేట్, సామ్రాజ్యవాద శక్తులకు దేశాన్ని దోచిపెడుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలపై పోరాడాలని వారు పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా స్థాయి సదస్సు తీర్మానాలను, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కెమిడి ఉప్పలయ్య ఈ సందర్భంగా ప్రకటించారు.

**తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా సదస్సు తీర్మానాలు :-**





గోదావరి ముంపు బాధి తులకు శాశ్వత ప్రాతిపదికన మేరక ప్రాంతంలో ఇంటి స్థలాలు కేటాయించి ఇళ్ల పట్టాలు ఇచ్చి అక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, అదేవిధంగా ఫారెస్ట్ వారి ఆక్రమణలో ఉన్న నాగినేని ప్రోలు రెవెన్యూ 437/1 సర్వేనెంబర్ భూమిని కేటాయించి గుర్తిస్తాం లేని పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, హైకోర్టు తీర్పును ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి. 1/70 చట్టం, పెసా చట్టం, 2006 అటవీ హక్కుల చట్టం, 5, 6 షెడ్యూల్ చట్టాలన్నీ ఆదివాసులైన పోడు సాగుదారులకు భూమి హక్కును సాగు హక్కును నివాస హక్కులను కలిగించుతున్నాయి భద్రతను ఇస్తున్నాయి ఈ చట్టాలన్నింటిని పాలకులు అమలు చేయకుండా నిర్వీర్యపరిచే చర్యలకు పూనుకుంటున్నాయి అన్ని చట్టాలను యధాతధంగా అమలు చేయాలి. ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలకు, తప్పుడు చర్యలకు, అవినీతికి అవకాశం ఇవ్వకుండా ఖాస్తులో ఉన్న భూములకు పట్టాలు ఇచ్చి ప్రభుత్వ బెనిఫిట్స్ అన్నిటిని అమలు చేయాలి. సీతారామ ప్రాజెక్టు ద్వారా స్థానిక ప్రాంతాల రైతులకు సాగునీరు అందించడం లేదు. పాలకుల పక్షపాత వైఖరిని వదిలించుకుని, కాలువల మొదటి నుండి సాగునీరు అందించడానికి తగిన ఏర్పాటు చేయాలని సీతారామ ప్రాజెక్టు కాలువల నిర్వాసితులతో పాటు బి టి పి ఎస్ రైల్వే లైన్ కింద, సింగరేణి భూసేకరణలో భూములు కోల్పోతున్న తిర్లాపురం, విజయనగరం, రామానుజ వరం, సాంబాయిగూడెం, సమ్మక్కపేట చిక్కుడు గుంట మొదలగు గ్రామాలలోని రైతు కూలీల నిర్వాసితులందరికీ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం తగిన నష్టపరిహారం నివాసాల కొరకు సాగుదారులకు భూమి జీవనాధారం కొరకు ఆందోళనలు చేస్తున్నారు. వీరి సమస్యలు పట్టించుకోని పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర పాలకులదేనని డిమాండ్ చేస్తున్నాం. సదస్సు తీర్మానాలను, రైతు కూలీ సంఘం ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు కార్యకర్తలందరూ కృషి చేయాలని కెమిడి ఉప్పలయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ టి యు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం, తెలంగాణ రైతుకూరి సంఘం రాష్ట్ర నాయకులు ఈర్ల పైడి, బొర్ర ఆనంద్, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు బండ్ల వెంకటేశ్వర్లు, కుంజ వెంకటేశ్వర్లు, కారం నరసింహారావు, తోలెం మమత, ఊకే సుశీల, సో ఉంది గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 21 మే, 2025

## నీటి పారుదల శాఖ అధికారులతో

# సమీక్ష సమావేశం

**పుష్కర కాలువ మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయాలి:ఎమ్మెల్యే బత్తుల**

**తూర్పుగోదావరి /రాజానగరం మే 20సూర్య న్యూస్:** నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వారి కార్యాలయంలో నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రానున్న ఖరీఫ్ పంట సాగుకు పుష్కర కాలువ ద్వారా నీటి విడుదలకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.అలాగే పుష్కర కాలువ మరమ్మత్తులు మరియు నిర్వహణ నిమిత్తం నియోజకవర్గానికి మొత్తం 12 పనులు మంజూరు అయ్యాయని వాటిని త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ ఈఈ రంగారావు, ఈఈ రాజేశ్వరరావు , డిఈఈ నాగేంద్ర ప్రసాద్ , డిఈఈ పార్వతి , ఏఈ విజయ్ భరత్ , ఏఈ సాయి కృష్ణ పాల్గొన్నారు.




## జాతి జీవన విధానాన్ని ప్రతిబింబింపచేసేది

# హైందవ సంస్కృతే

**కలమండలపాడులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు**


**మిడుతూరు మే 20సూర్య న్యూస్:** జాతి జీవన విధానాన్ని ప్రతిబింపచేసేది హైందవ ధర్మమేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మిడుతూరు మండలం కలమండలపాడు గ్రామంలో వెలసిన శివాలయం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మొదటి రోజు తెలుగు పండితులు డాక్టర్ చిన్నావుల వెంకట రాజారెడ్డి శ్రీమద్రామాయణ విశిష్టతపై సుదీర్ఘంగా ప్రవచించారు.తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేష్, వెంకటేశ్వర్లు, ఎల్ నాగన్న, బాబు, శ్రీనివాసులు, నాగార్జునతోపాటు స్థానిక భక్త సమాజం పాల్గొన్నది.



## రామాలయం నిర్మాణం గ్రామ కమిటీకి

# అప్పజెప్పాలి

**రైల్వే కోడూరు మే 20 సూర్య న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం మంగంపేట కాపు పల్లె హరిజనవాడ అరుంధతివాడ గ్రామాల పునరావాస కాలనీలో ఏర్పాటు చేస్తున్న రామాలయ నిర్మాణం కు సంబంధించి ఏపీఎండిసి అధికారులు గ్రామ ఆలయ కమిటీకి నిర్వహణ బాధ్యతలు ఇవ్వాలని వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తిరెడ్డి హరినాథ్ రెడ్డి, వైసిపి రాయలసీమ జోనల్ బూత్ కమిటీ కన్వీనర్, డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు ఓబులవారిపల్లి తాసిల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో వారు మాట్లాడుతూ 72 ఎకరాల గ్రామానికి సంబంధించిన స్మశాన స్థలం ఏపిఎండిసి సంస్థ తీసుకుని రెండు ఎకరాలు ఏ విధంగా కేటాయిస్తారని ఈ విషయంపై ఇప్పటికే కోర్టుకు వెళ్లడం జరిగిందని తెలియజేస్తూ, అంతేకాకుండా భూసేకరణ కింద కమ్యూనిటీ సర్వీస్ బెంగళూరు డెవలప్మెంట్ అథారిటీ చట్టం ప్రకారం హనుమయ్య 12 ఎస్ ఎస్ ని జడ్జిమెంట్ 2008 ప్రకారం సర్వే నెంబరు 8లో 72 ఎకరాల 77 సెంట్లకు గోవులకి, స్మశాన వాటికి, కాల్రేవుల గుడి కి మరియు మేతబడికి ఇతర అవసరాలకు కాపుపల్లి వాసులు వాడుకోవడం జరుగుతుందని, యాక్ట్ చట్ట ప్రకారం ఎంత భూమైతే కోల్పోతున్నాము అంత భూమిని ఇప్పుడు తరలించబోయే ఆర్ ఆర్ 5 లో ఇవ్వవలసిందిగా హైకోర్టును ఆశ్రయించడం జరిగింది హైకోర్టు లో రిట్యుటేషన్ వేయడం కూడా జరిగిందని,ఈ రిప్యుటేషన్ నెంబర్ అంత భూమిని ఇప్పుడు అందుకు మూడు గ్రామాలు దాదాపు 800 కుటుంబాలకు కనీసం ఎకరాల స్మశాన స్థలాన్ని కేటాయించాలన్నారు. గ్రామంలోని చనిపోయిన వారి కుటుంబాలకు పరిహారం ఉద్యోగాలు తదితర సమస్యలు పరిష్కరించేంత వరకు గ్రామాన్ని విడిచి వెళ్ళేది లేదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ మినుగు సుధాకర్ గ్రామస్తులు కొలారు రమణారెడ్డి, గజ్జల శ్రీనివాసులురెడ్డి, రాజగోపాల్ రెడ్డి, దేవకుమార్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వైసీపీ సమావేశానికి హాజరైన కొరముట్ల


**రైల్వే కోడూరు మే 20 సూర్య న్యూస్ :** మేయర్ సురేష్ రాయచోటి జిల్లా వైయస్సార్ సిపి పార్టీ కార్యాలయం నందు, అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్లమెంట్ నియోజకవర్గాల సమావేశమునకు విచ్చేసిన రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులు కొత్తమది సురేష్ బాబు , ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో అన్నమయ్య జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా, ముందుకు నడవాలని జిల్లాల్లో నియోజకవర్గాల్లో మండల స్థాయిలో పెండింగ్లో ఉన్న పలు కమిటీల నియామకాలను, త్వరగా పూర్తిచేయాలని మరియు పలు విషయాలపై చర్చించడం జరిగినది ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి% నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు , తంబళ్లపల్లి శాసనసభ్యులు ద్వారకనాథ్ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి , పీలేరు మాజీ శాసనసభ్యులు రామచంద్రారెడ్డి , మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార అహ్మద్ , తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ హత్యాచార కేసులను సత్వరమే పరిష్కరించండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, మే 20 సూర్య న్యూస్:** ఎస్సీ, ఎస్టీ హత్యాచార కేసులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాల నాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్ బాబు, రమేష్ నాయక్, వెంకటేష్ నాయక్, మురళి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారులి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ హత్యాచార కేసుల వివరాలను ఎప్పటికప్పుడు విచారించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కేసు వివరాలతో కూడిన నివేదికలను వారం రోజులకు ముందుగానే డివిఎంసి సభ్యులు అందజేయాలని సాంఘిక సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఏప్రిల్ 2022 నుండి మార్చి 2025 వరకు 287 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు కాగా 471 మంది బాధితులకు సంబంధించి రూ.6.27 కోట్ల రూపాయల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా ఏప్రిల్-2025 నుండి మే-2025 వరకు 15 మంది పై ఎఫ్ఐఆర్ కాగా 31 మంది బాధితులకు రూ.45.62 లక్షల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా మిగతా కేసులకు సంబంధించి




ఇంకా రూ.1.73 కోట్ల రూపాయలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపడం జరిగిందని, అందుకు సంబంధించిన నగదు విడుదల అయిన వెంటనే బాధితులకు పరిహారం అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లేవనెత్తిన అంశాలు, గ్రామాల్లో స్మశాన వాటికల ఏర్పాటుపై సంబంధిత ఆర్డీఓలు, అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ పనుల్లో స్మశాన వాటికలలో సదుపాయాలను కల్పించడానికి 5 లక్షల నుండి 8 లక్షల వరకు ఇవ్వడం జరుగుతుందని, సంబంధిత నిధులతో క్రిమటోరియం తదితర సౌకర్యాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ద్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ ఖాళీల వివరాలను తెప్పించుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

**సఫాయికర్మాచార్యులకు తగిన సౌకర్యాలు కల్పిస్తాం...** సఫాయి కర్మాచారులు కాలువలు పరిశుభ్రం చేసేటప్పుడు తగిన మాస్కులు, గ్లౌజులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా సఫాయి కర్మాచారులకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఏఎస్పీ మంద జావలి అల్ఫోన్స్, నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, అరుణజ్యోతి, ఐటిడిఎ పిఓ వెంకట శివప్రసాద్, అదనపు మున్సిపల్ కమీషనర్ దాస్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా సీనియర్ నాయకుడు

# నాగరాజు జన్మదిన వేడుకలు

**శ్రీఉమా నర్మదేశ్వర స్వామి శివాలయంలో ప్రత్యేక పూజలు**

**హిందూపురం మే 20సూర్య న్యూస్ :** స్థానిక పట్టణంలోని త్యాగరాజ నగర్ లో వెలసిన శ్రీ ఉమానర్మదేశ్వర శివాలయంలో హిందూపురం తెలుగుదేశం పార్టీ సీనియర్



నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ రావిలా లక్ష్మి భర్త నాగరాజు జన్మ దినం సందర్భంగా ఆలయ కమిటీ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు తో పాటు అర్చన నిర్వహించి ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ 4వార్డ్ ఇంచార్జ్ అశోక్ ఆధ్వర్యంలో ఆలయం ప్రాంగణంలో 57 కొబ్బరికాయలు కొట్టారు. శివాలయం సర్కిల్ వద్ద వార్డ్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అశోక్, నాయకులు టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అశ్వర్థ నారాయణమూర్తి, కమిటీ సభ్యులు గోవింద రెడ్డి, ప్రదీప్, డాక్టర్ నాగేంద్రబాబు, శేషారెడ్డి, సాయిచరణ్, తెలుగుదేశం పార్టీ నాయకులు బాబు రెడ్డి, విజయ్ కుమార్, బుడ్డప్ప, మల్లికార్జున, అబూబకర్, సూరి వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లను రద్దు చేయాలని నిరసన





**మంత్రాలయం మే20 సూర్య న్యూస్** మండల కేంద్రంలో మంగళవారం ఐసిడిఎస్ ఆఫీసు నుండి రాఘవేంద్ర సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. లేబర్ కోడ్స్ అమలు చేస్తే కార్మికులు కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందని సి ఐ టి యు నాయకుడు జయరాజ్ అన్నారు.అలాగే రైతులకు పంటకు తగ్గట్టుగా గిట్టుబాటు ధర కల్పించాలని, అలాగే రెండు లక్షల వరకు బ్యాంకు రుణాలు రద్దు చేయాలని ఏ ఐ టి యు సి నాయకులు భాస్కర్ యాదవ్ అన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధుల పెంపు, 200 రోజులకు పని దినాలు కల్పించాలని ,రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వం అన్ని రంగాల కార్మికులను ఆదుకోవాలని మండల కార్యదర్శి భీమేష్ అన్నారు, ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యకర్తలు ఎస్ వీరేష్, ఆంథ్రయ్య, అంజి, ప్రాణేష్, ఏ ఐ వై ఎఫ్ నాయకులు రాజు, సిపిఐ నాయకులు లక్ష్మన్న, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## బిఎస్పీ చర్ల మండల అధ్యక్షులుగా....

# కొండా చరణ్ నియామకం

**ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీలు ఐక్యమై బహుజన రాజ్యాన్ని సాధించాలి**

**చర్ల మే 20 సూర్య న్యూస్:** మండలంలోని బీఎస్పీ కార్యాలయంలో బహుజన సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కుమ్మరి రాంబాబు పాల్గొని మాట్లాడుతూ పార్టీ ఉద్యమ అవసరాల రీత్యా చర్ల మండల బీఎస్పీ అధ్యక్షులుగా కొండా చరణ్ నీ నియమించడం జరిగినది తెలిపారు. చర్ల మండలాన్ని వచ్చే ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ ప్రతిష్టంగా తీసుకుందని బహుజన సమాజ్ పార్టీ చర్లలో గెలిచే అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు. మండలంలో పార్టీని మరింత బలం పెంచే దిశగా చర్ల మండలంలో బిఎస్పి రాజ్యాధికారంలోకి తీసుకురావడం కోసం బీఎస్పీ తీవ్రంగా పని చేస్తుందని, అందులో భాగంగానే జిల్లా నాయకుడుగా ఉన్న కొండా చరణ్ నీ చర్ల మండలంలో మండల అధ్యక్షుడు గా నియమించడం జరిగినది అన్నారు. కచ్చితంగా కొండా చరణ్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుం దని పార్టీ నాయకత్వం నిరంతరం ప్రజలకు మరింత అందుబాటులో ఉంటుందని అందుకోసమే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. బహుజన ప్రజానీకం పార్టీని ఆదరించా లనీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జి సామల ప్రవీణ్, భద్రాచలం నియోజ కవర్గం కార్యదర్శి చర్ల మండల ఇన్చార్జి చల్లగుండ్ల సతీష్ చౌదరి ,తదితరులు పాల్గొ న్నారు.



## మాదకద్రవ్యాలు వల్ల కలిగే అనర్థాలపై

# అవగాహన కార్యక్రమం

**నెల్లూరు మే 20 సూర్య న్యూస్:** మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై యువతకు అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ వారి చాంబర్లో నషా ముక్త భారత్ అభియాన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వశాఖ మార్గదర్శకాల మేరకు జిల్లావ్యాప్తంగా గంజాయి, పొగాకు, గుట్కా(డ్రగ్స్ తదితర మాదక ద్రవ్యాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో, జనసంచార ప్రదేశాల్లో మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం వలన దుష్పరిణామాలు, చట్టపరంగా అమలవుతున్న శిక్షలపై అవగాహన కల్పించాలన్నారు. పోస్టర్లు, కరపత్రాలు ముద్రించాలన్నారు. కమిటీలోని సభ్యులందరూ సమన్వయంతో పనిచేసి మాదకద్రవ్యాల నివారణకు కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఏడి మహ్మద్ అయూబ్, సూపరింటెండెంట్ సంధ్యారాణి, ఐసిడిఎస్ పిడి సువర్ణ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్ర, ఆర్ఐఓ వరప్రసాద్, బాలల సంరక్షణ అధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్వాసపై ధ్యాసతో యోగాను సాధన చేద్దాం

## 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

**నెల్లూరు మే 20 సూర్య న్యూస్** శ్వాసపై ధ్యాసతో యోగాను సాధన చేస్తే ఆసుపత్రులకు వెళ్ళవసరం లేని ఆరోగ్యకర జీవితం సొంతమవుతుందని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు.జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహక ఏర్పాట్లలో భాగంగా మంగళవారం ఉదయం నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన మెగా యోగాసాధనలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన రాష్ట్రంలోని విశాఖకు వస్తున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా యోగ పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శుల ఆదేశాల మేరకు జిల్లాలో రాబోయే నెలరోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. యోగాను నిత్యం సాధన చేస్తే ఆసుపత్రులకు వెళ్లవలసిన అవసరం తగ్గుతుందన్నారు. అందరి జీవితాల్లో యోగా భాగమవ్వాలన్నారు. రాబోయే నెల రోజుల్లో ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో యోగ



కార్యక్రమాలు నిర్వహించాలని, వీటిపట్ల ఎక్కువమందికి అవగాహన కలిగించేందుకు కృషి చేయాలన్నారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పున ప్రారంభించాక జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో యోగ సాధన పై అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా రాబోయే నెల రోజులు ఒక ప్రణాళిక ప్రకారం షెడ్యూల్ తయారు చేసుకొని ప్రతి గ్రామంలో యోగ సాధన చేసేవిధంగా అవగాహన కలిగించాలన్నారు. ఈ సందర్భంగా యోగా గురువు స్వప్న ఆధ్వర్యంలో విద్యార్థులు, వాకర్ క్లబ్ సభ్యులు తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్ యోగాసనాలు చేశారు. ప్రాణాయామం, నాడీ సాధన, భుజంగాసనం, శలభాసనం తదితర ఆసనా లను విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉత్సాహంగా చేశారు. చివరగా నయగ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలైన చిన్నారులకు జిల్లా కలెక్టర్ మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ డి ఓ యతిరాజ్, సెట్నెల్ సీఈవో నాగేశ్వరరావు, కార్యక్రమ నిర్వాహక ప్రతినిధులు విగ్నేష్, విజయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### పుట్టినరోజు సందర్భంగా...

# అన్నదాన కార్యక్రమం

**ధర్మవరం మే 20 సూర్య న్యూస్ :** పట్టణం కి చెందిన రజిని ట్రస్టు-రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో ఆద్య, పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సహకారంతో



ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు 70మందికి, అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు కేతా లోకేష్, మాట్లాడుతూ ఈ రోజున ఆద్య, పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సహకారంతో పేదల పాలిట పెన్నిధి ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు, అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడంచాలా సంతోషకరమని తెలియజేశారు. ట్రస్ట్ సభ్యులు జయ ప్రకాష్, మాట్లాడుతూ అన్నదానము రక్తదానంచేయాలనుకున్నవాళ్లు9391553146,9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,ఆద్య, మోహన్, శారద, నిఖిత్, నాగభూషణ, ఇందిరా బాయ్, ట్రస్టు సభ్యులు, సమాజ సేవకులు కేతా లోకేష్,దాసరి సత్యనారాయణ, జయ శంకర ,సురేష్, కన్నా వెంకటేష్,నాగ రాజు, జయ ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

### మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ని ఆదివాసీ ప్రజల అభివృద్దే

# జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

**చెన్నాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో పాల్గొన్న భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్**

**చర్ల మే 20 సూర్య న్యూస్:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం చర్ల పోలీసుల ఆధ్వర్యంలో చర్ల మండలం లోని చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు





గ్రామమైన చెన్నాపురంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ పాల్గొన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన ఈ గ్రామంలో ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామస్తులందరితో సమావేశమై అక్కడ నివసించే మహిళలకు,చిన్న పిల్లలకు దుస్తులతో పాటు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామంలోని యువతకు వాలీబాల్ కిట్లను కూడా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సారధ్యంలో ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని,అదేవిధంగా నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలోని 90 కుటుంబాలలో నివసించే యువత,పిల్లలు మరియు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజువర్మ,ఎస్సైలు కేశవ,నర్సిరెడ్డి మరియు సిఆర్పిఎఫ్ ,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

### జేఏసీ చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు...

# సంపూర్ణ మద్దతు తెలిపిన ఆదివాసీలు

**రంపచోడవరం మే 20సూర్య న్యూస్:** ఐటీడీఏ ఎదురుగా 6వ,రోజు రిలే నిరాహార దీక్షలు కార్యక్రమాని ఆదివాసి జేఏసీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కంగాల శ్రీనివాస్ పూలమాలల వేసి ప్రారంభించి అధ్యక్షత వహించారు. ఈ రిలే నిరాహార దీక్షలు సందర్భంగా ఆదివాసీ





కొండ దొరల సంఘం అధ్యక్షులు దూసరి హరిబాబు మాట్లాడుతూ... 2025 మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ ఆదివాసీ టీచర్స్ పోస్టులు మినహాయించి 100% స్థానిక ఆదివాసీ పట్టభద్రులతోనే భర్తీ చేసేందుకు ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్స్ విడుదల చేయాలని,తక్షణమే (టిఏసి)ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటు చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని,జీవో నెంబర్ 3కు చట్ట బద్ధత కల్పిస్తామని ఎన్నికల ముందు అరకులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని అమలు చేయాలని,29 శాఖలలో ఖాళీగా ఉన్న ఎస్టి బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని,ఐటిడిఏల ద్వారా ట్రైకార్ రుణాలు నిరుద్యోగ యువతకు మంజూరు చేసి ఉపాధి కల్పించాలని మొదలైన సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ తలపెట్టిన రిలే నిరాహార దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఆదివాసి జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆదివాసీలే ఈ భూమికి భూమి పుత్రులు మరియు భారతదేశానికి ఆదివాసీలే తొలి స్వాతంత్ర్య సమరయోధులు అన్నారు.వారి పోరాటాలు ప్రాణ త్యాగాలు ఫలితంగా నేడు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1) ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం పేరా -4 ప్రకారం (టిఏసి) ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ కమిటీ ఏర్పాటు చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించుకోవచ్చు అన్నారు.కావున ఆంధ్రప్రదేశ్ ఆదివాసి శాసనసభ్యులందరు ఆదివాసీ నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం కోసం తీర్మానం చేసి గవర్నర్ కి పంపించి అక్కడ నుండి రాష్ట్రపతి ఆమోదం కోసం తక్షణమే ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలోని దేవాదాయ శాఖ భూములను పరిరక్షించాలి

**ఆక్రమణలను గుర్తించి.. తొలగించాలి... దేవాదాయ, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల రికార్డులలో భూముల లెక్క సరిపోవాలి...వన్ బి అడంగల్ లో దేవాలయ పేర్లు రావాలి**

**అన్నమయ్య బ్యూరో మే 20 సూర్య న్యూస్:** జిల్లాలోని దేవాదాయ శాఖ భూములను తప్పనిసరిగా పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో దేవాలయ భూముల పరిరక్షణపై జిల్లాస్థాయి భూ సంరక్షణ కమిటీ సభ్యులతో కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మొత్తంగా 9761 ఎకరాల దేవాలయ భూములు ఉన్నాయన్నారు. ఈ భూములన్నింటినీ కూడా తప్పనిసరిగా సంరక్షించాలన్నారు. ఎక్కడైనా ఆక్రమణకు గురి అయి ఉంటే వెంటనే గుర్తించి వాటిని తొలగించాలని ఆదేశించారు. జిల్లాలో ఆక్రమణ లో గుర్తించిన 1167.52 ఎకరాల భూములలో ఉన్న ఆక్రమణలను తొలగించాలని, ఇందుకు సంబంధించి ఏదేని కోర్టుల్లో కేసులు ఉన్న వాటికి వెంటనే స్టే వెకేషన్ కొరకు కౌంటర్ దాఖలు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తంగా మొత్తంగా ఉన్న 9761 ఎకరాలకు గాను గత సెప్టెంబర్ మాసంలో నిర్వహించిన సమావేశం నాటికి 4866 ఎకరాల భూములు 1బి అడంగల్ నందు దేవాలయ పేర్లు నమోదు కావడం జరిగింది. ప్రస్తుతం 5500 ఎకరాలకు సంబంధించి వన్ బి



లో పేర్లు నమోదు కావడం జరిగిందన్నారు. ఇంకను దాదాపు 2200 పైబడిన భూములకు వెంటనే వన్ బి అడంగల్ నందు సంబంధిత దేవాలయ పేర్లు నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని రెవిన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని దేవాలయాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని, క్యూలైన్ మేనేజ్మెంట్ తప్పనిసరిగా చేయాలని సూచించారు. కొన్నిచోట్ల దేవాలయ భూములను తక్కువ ధరకు వేలంలో లీజుకి ఇస్తున్నట్లు దృష్టికి వచ్చిందన్నారు. సరైన ధరకు వేలం నిర్వహించి భూములను లీజుకు ఇవ్వాలని ఈవో లను ఆదేశించారు. వివాదాస్పద భూములన్నింటిని సర్వే చెయ్యాలని సూచించారు. జాయింట్ సర్వే పెండింగ్ ఉన్న వాటిని ఆయా శాఖలు సమన్వయంతో 30 రోజులు లోపల పూర్తి చేయాలన్నారు. వన్ బి అడంగల్ పేరు మార్పులను 45 రోజులు లోపల చేయాలని రెవిన్యూ శాఖకు సూచించారు. ఆలయానికి ఆదాయం పెంచాలని, ప్రతి దేవాలయం భూమిని వేలంలో లీజుకు ఇవ్వాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి వారి పరిధిలోని ఆలయాలను సందర్శించాలని సబ్ కలెక్టర్లను మరియు తాసిల్దారులను ఆదేశించారు. సమావేశంలో దేవాదాయ శాఖ అధికారి సి విశ్వనాథ్ మాట్లాడుతూ... జిల్లాలో ఆలయాలకు చెందిన 5700 ఎకరాల భూములు ఖాళీగా ఉన్నాయని.. వాటిని గుర్తించాల్సి ఉందన్నారు. భూములను గుర్తించిన పిదప వాటిని లీజుకు ఇవ్వడం ద్వారా దేవాలయ ఆర్థిక స్థితి మెరుగు పడుతుందని కలెక్టర్ కు వివరించారు. ఈ విషయంలో దేవాదాయ శాఖ, రెవిన్యూ, సర్వే, మునిసిపల్, పంచాయతీ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి భూములను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, టెంపుల్ ఈవోలు, తనిఖీదారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### కిర్లంపూడి ఎస్సై సతీష్ సేవలు

# అభినందనీయం

**డిఎస్పి శ్రీహరిరాజు**

**కిర్లంపూడి మే 20 సూర్య న్యూస్:** కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ సేవలు అభినందనీయమని పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు అన్నారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు,గత



నాలుగు నెలలుగా స్టేషన్ కు వచ్చిన కేసులను త్వరితగతిన పరిష్కరించడమే కాకుండా,జిల్లాలోనే అతి తక్కువ కేసుల నమోదు అయిన పోలీస్ స్టేషన్ గా గుర్తింపు రావడానికి కృషి చేసిన కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ తో పాటు, స్టేషన్ రైటర్ ఎన్.వి రమణతో పాటు పలువురు స్టేషన్ సిబ్బందిని మంగళవారం పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు,జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీహరిరాజు మాట్లాడుతూ గత నాలుగు నెలల కాలంలో ఎస్సై జి.సతీష్ తో పాటు స్టేషన్ సిబ్బంది మండలంలో శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా స్టేషన్ కు వచ్చిన కేసులను సత్వరమే పరిష్కరించి అతి తక్కువ కేసులు నమోదు కావడానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలోరైటర్ ఎన్ వి. రమణ,అసిస్టెంట్ రైటర్ ఏవి.సుబ్బిరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ కె.శ్రీనివాస్ దొర, కోర్ట్ కానిస్టేబుల్ రాజాబాబు,కృపా,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మహానాడు జరుగు స్థల ప్రాంగణాన్ని పరిశీలించిన

# టిడిపి జిల్లా అధ్యక్షుడు

**నంద్యాల మే 20 సూర్య న్యూస్:** నంద్యాల పార్లమెంట్ మహానాడు 2025 జరుగు స్థల ప్రాంగణాన్ని నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ , జిల్లా కార్యదర్శి



ఎన్ఎండి ఫిరోజ్ మరియు నాయకులతో కలిసి నంద్యాల టేక్కె మార్కెట్ యార్డ్ స్థల ప్రాంగణాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లెల రాజశేఖర్ గౌడ్ , ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు టేక్కె మార్కెట్ యాడ్ లో జరుగు పార్లమెంట్ మహానాడు ను జయప్రదం చేయాలని టిడిపి శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది .కనీవిని ఎరగని రీతిలో పార్లమెంట్ మహానాడు జరుగుతుందన్నారు దీనికి పార్లమెంట్ వైజ్ గా 7 నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొంటున్నారన్నారు. ప్రతి ఒక నాయకుడు , కార్యకర్త ఈ మహానాడులో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

### తెలుగు విశ్వవిద్యాలయ పునరుద్ధరణకు కేబినెట్ ఆమోదంపై

# మంత్రి కందుల దుర్గేష్ హర్షం

**హైదరాబాద్ లోని పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీని ఏపీకి తరలించే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంపై ఆనందం**

**రాజమహేంద్రవరం (సిటీ) మే20 సూర్య న్యూస్:** రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయ పునరుద్ధరణకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ



మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీని ఏపీకి తరలించే ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలపడం తద్వారా కళలకు కాణాచి, సాంస్కృతిక రాజధానిగా పేరొందిన రాజమహేంద్రవరానికి పునఃవైభవం వస్తుందని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం చట్టం - 1985లోని సెక్షన్ 3(2) ప్రకారం ఏపీలోని రాజమహేంద్రవరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేసేందుకు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలపడం ఆనందంగా ఉందన్నారు. తెలుగు భాషా సాహిత్యం, సంస్కృతుల ఉన్నత స్థాయి పరిశోధన కేంద్రంగా తెలుగు విశ్వవిద్యాలయం పనిచేస్తుందని తెలిపారు. అన్ని భాషలను గౌరవిస్తూనే మాతృభాషకు అగ్రతాంబూలం ఇవ్వాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తెలుగు భాష మరియు సాహిత్యం ఆధారంగా కళా సంస్కృతి, సంగీతం, రంగస్థల నాటకాలు, చిత్ర లేఖనం తదితర వాటిలో అధునాతన అధ్యయానికి, పరిశోధనలు సులభతరం చేయడానికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు. భవిష్యత్ లో జరిగే శాస్త్రీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి రంగంలోనూ ప్రాచీన తెలుగు పరిశోధనలకు అవకాశం కల్పించబడుతుందన్నారు. అంతేగాక తెలుగు భాషా సాహిత్యాలు, కళలు, సంస్కృతి, శాస్త్రాలు సంపూర్ణంగా, సమగ్రంగా అభివృద్ధి చెందాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ప్రజల తరపున సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ లకు మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజల సంస్కృతి, వారసత్వానికి వారధిగా నిలుస్తూ పవిత్ర గోదావరి చెంతన ఉన్న రాజమహేంద్రవరంలో తెలుగు వైభవంగా వెలుగొందుతుందన్నారు.

# బస్తాలు పడి ఇద్దరికీ గాయాలు

**రుద్రవరం మే 20 సూర్య న్యూస్** మండలంలోని బి నాగిరెడ్డి పల్లె మెట్ట దగ్గర ఉన్న గోడౌన్లో వరి బస్తాలు మీద పడి ఇద్దరికీ గాయాలు అయ్యాయి. గ్రామస్తులు వివరాల మేరకు మంగళవారం ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన జమాల్ బాషా ,మహమ్మద్ హుస్సేన్ అనేవారు గోడౌన్లో వరి బస్తాలు దించుతూ ఉండగా ప్రమాదవశాత్తు వారి ఇరువురి కాళ్ళపై పడ్డాయి అన్నారు. దీంతో వారికి గాయాలు కాగా రుద్రవరం 108 వాహనంలో ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

# లేబర్ కోడ్లు తక్షణమే రద్దు చేయాలి

**కిర్లంపూడి తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన**

**కిర్లంపూడి మే 20 సూర్య న్యూస్:** కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కిర్లంపూడి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు టి.జీవా,సిహెచ్ రత్నం మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానం అవలంబించి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడంతో 29 కార్మిక చట్టాలు రద్దు కావడం జరుగుతుందని, దీనివల్ల యజమానులకు శ్రామికుల శ్రమదోపిడి చేసిపెట్టి ఊడిగం చేయడం జరుగుతుందని ఇదే మోడీ లక్ష్యమని అన్నారు. ఏరంగంలో కార్మికులకు అయినా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. కనీస వేతనం చట్టం ఉందని ఈ చట్టం రద్దు అవుతుందని,దేశంలో 40 కోట్ల మంది కార్మికులు కార్మిక హక్కులను కోల్పోతారని అన్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. ఈవిధానాలను అడ్డుకోవడం కోసం కార్మిక వర్గం ఏకం కావాలసిన అవసరం ఎంతైనా



ఉందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు. ట్రాన్స్పోర్ట్ వర్కర్లకు ఉరితాడు లాంటి హిట్ అండ్ రన్ చట్టాన్ని తక్షణమే రద్దుచేసి కార్మికుల సంక్షేమానికి చట్టం చేయాలని ఈ సందర్భంగా అన్నారు. కార్మికులను కట్టు బానిసలు చేసే లేబర్ కోడ్లను రద్దు చేసేందుకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. లేబర్ కోడ్లు రద్దు చేయకపోతే జులై 9 వ తారీఖున దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు కార్మికుల సన్నద్ధం కావడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, పలువురు కార్మికులు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
బుధవారం 21 మే, 2025

## మంచి చేసే కూటమి ప్రభుత్వాన్ని

# ఆదరించండి

### మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**కూటమి మధ్య చిచ్చు రేపాలను చూస్తున్న వైసిపి కుట్రను తిప్పి కొట్టండి**
**ఉచిత బస్సు తల్లికి వందనం అన్నదాత సుఖీభవ హామీలను తొందర్లో అమలు చేస్తాం**
**రెడ్డిపల్లి లో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**నల్లమాడ :** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం పరిధిలో నల్లమాడ మండలం రెడ్డిపల్లి లో స్వయం శక్తితో మహిళలు అన్ని రంగాలలో రాణించాలని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పిలుపునిచ్చారు. నల్లమాడ మండల రెడ్డిపల్లి గ్రామంలో బీసీ కార్పొరేషన్ ఆర్థిక సహాయ సహకారంతో మహిళలకు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే స్వయం ఉపాధి ఎంతో అవసరం అన్నారు. కుటుంబ పోషణ జరగాలంటే మహిళల పాత్ర ఎంతో కీలకం అన్నారు. ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో కల్పించిన ఉచిత కుట్టు శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత తోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ దేశం, రాష్ట్రం పురోగ భివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. ప్రతి మహిళ ప్రభుత్వం కల్పించిన 90 రోజులపాటు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని సూచించారు. భవిష్యత్తులో ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేసే దిశగా ప్రతి మహిళ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం వంకర కుంటలో వెలసిన చిన్నమ్మ జాతరలో పాల్గొని చిన్నమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, జాతరకు వచ్చిన భక్తులకు ఉచిత అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు ఆ చిన్నమ్మ తల్లి ఆశీస్సులు కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఆ తల్లి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని దేవాలయంలో పూజలు నిర్వహించారు, అనంతరం జాతరకొచ్చిన ప్రతి ఒక్కరిని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి, తో పాటు ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ పావన్, రవి నాయక్,మండల కన్వీనర్ మైలే శంకర్, టిడిపి సీనియర్ నాయకులు రెడ్డిపల్లి నాయుడు, ప్రేమ్నాథ్ రెడ్డి, రెడ్డి,రమణ,సలాం ఖాన్, మైలే రామచంద్ర, ప్రసాద్ రెడ్డి, బాబు రెడ్డి,శివారెడ్డి, మహిళా నాయకురాలు నాగమణి,తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







## ఆర్టీసీ బస్టాండ్‌ను...

# పరిశుభ్రంగా ఉంచాలి

**చెత్త వేసే షాపులపై జరిమానాలు వసూలు చేయాలి**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**
**అనంతపురం ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**

**అనంతపురం :** ఆర్టీసీ బస్టాండ్ ను పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేసే షాపులపై జరిమానాలు ఖచ్చితంగా వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళ వారం అనంతపురం నగరంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ను జిల్లా ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్ ఆవరణంలో ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయడంతో జిల్లా కలెక్టర్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. డస్ట్ బిన్లలో వేయకుండా చెత్తను బయట పడేస్తున్నారని, పరిశుభ్రత చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బస్టాండ్ లో అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలన్నారు. స్టాల్స్ ఎదుట డస్ట్ బిన్స్ లను ఏర్పాటు చేయాలన్నారు. స్టాల్స్ ఎదుట డస్ట్ బిన్స్ లేకపోవడంతో వారి నుంచి జరిమానాలను వసూలు చేయాలన్నారు. బస్టాండ్ ఆవరణంలోని రెండు షాపులపై 25 వేల రూపాయల చొప్పున జరిమానా విధించి వసూలు చేయాలని, అప్పటివరకు రెండు షాప్ లను మూసివేయించాలన్నారు. బస్టాండ్ ఆవరణంలోనూ, ప్రతి స్టాల్ ముందు కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎవరు కూడా బయట చెత్త వేయకుండా చూడాలన్నారు. డ్రైనేజ్ ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయకుండా చూసుకోవాలన్నారు. బస్సులు నిలిపే ఫ్లాట్ ఫార్మ్ వద్ద నేమ్ బోర్డ్స్ స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్ ఆవరణంలో ఉన్న గుంతలను పూడ్చి సిసి రోడ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మరుగుదొడ్లు కూడా అనునిత్యం శుభ్రం చేస్తూ ఉండాలన్నారు. ఈ సందర్భంగా స్వీపర్లతో మాట్లాడుతూ వారి విధులు నిర్వహించే తీరుపై ఆరా తీశారు. ప్రయాణికులతో మాట్లాడి సౌకర్యాల గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిపో మేనేజర్ నాగభూపాల్, స్టేషన్ మేనేజర్ మూర్తి, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు





# రూపానంద రెడ్డి నాయకత్వంలో ఘనంగా మినీ మహానాడు

**రైల్వే కోడూరు మే 20 సూర్య న్యూస్:** నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో రైల్వే కోడూరు లోని రాజ్ కన్వెన్షన్ నందు బుధవారం మినీ మహానాడుకు కార్యక్రమం నిర్వహించారు టీడీపీ కార్యకర్తలు మినీ మహానాడులో పాల్గొన్నారు ముక్కా వరలక్ష్మి మరియు తనయులు ముక్కా విశాల్ రెడ్డి , ముక్కా సాయి వికాస్ అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం రూపానంద రెడ్డి మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు పాలనలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళగా సాగుతుందన్నారు పంచాయతీరాజ్ శాఖ మంత్రి రూప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నరేంద్ర మోడీ నాయకత్వంలో గూటమి ప్రభుత్వం అన్ని విధాల గ్రామాలను నడిపిస్తుందన్నారుఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కే.కే చౌదరి తెలుగుదేశం పార్టీ సంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ అనిత దీప్తి , డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.





## ఎస్సీ కమిషన్ చైర్మన్ ని కలిసిన టీడీపీ కార్యకర్త

**కొవ్వూరు మే 20 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ఎస్సి కమిషన్ చైర్మన్ కొత్తపల్లి జవహర్ ని దేవరపల్లి మండలం కృష్ణం పాలెం టీడీపీ కార్యకర్త చెల్లింకి వాసు సోమవారం రాత్రి మర్యాదపూర్వకంగా కొవ్వూరు టీడీపీ పార్టీ కార్యాలయంలో కలిశారు అనంతరం ఎస్సీ కమిషన్ చైర్మన్ ని సన్మానించి గ్రామస్థాయిలో దళితులు సమస్యలు వివరించి పరిష్కరించాల్సిందిగా కోరారు .



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి






**కొత్తపేట మే 20 సూర్య న్యూస్:** మండలం లో మందపల్లి సమీపంలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందినట్లు కొత్తపేట ఎస్సై జి. సురేంద్ర తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కమ్మిరెడ్డి పాలెం కు చెందిన వాడ చైతన్య జనార్ధన (33) సోమవారం రాత్రి రావులపాలెం వెళ్లి తిరిగి ఒంటిగంట 45 నిమిషాలకు వస్తుండగా మందపల్లి వంతెన సమీపంలోని కళ్యాణి సోం పాపిడి స్వీట్ షాపు ఎదురుగా యమహా ఆర్ 15 మోటార్ సైకిల్ పై వచ్చి జనార్ధన మోటార్ సైకిల్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన సుధాకర్ రెడ్డి

**రావులపాలెం మే 20 సూర్య న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ జగనన్న ను, కొత్తపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని కొవ్వూరి సుధాకర్ రెడ్డి ఆనందాన్ని వ్యక్తపరిచారు. కొత్తపేట నియోజకవర్గం ఐటీ వింగ్ అధ్యక్షుడు కొవ్వూరి సుధాకర్ రెడ్డి మంగళవారం తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి తో, వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఆనందాన్ని పంచుకున్నారు.



## బీరవోలు లో దేవాలయ భూముల

# కౌలు వేలం పాటలు

**వేలం పాటలను నిర్వహిస్తున్న అధికారులు**

**రుద్రవరం మే 20 సూర్య న్యూస్** మండలంలోని బీరవోలు గ్రామంలో ఉన్న దేవాలయ భూముల కౌ లుకు వేలంపాటలు నిర్వహించారు. మంగళవారం దేవాలయ ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కార్యనిర్వహణ అధికారి రామాంజనేయ శెట్టి వేలంపాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న వేణుగోపాల స్వామి దేవాలయముకు సంబంధించి 24.23 ఎకరాల భూములు ఉండగా ఈ భూములకు సంబంధించి రెండు సంవత్సరాలకు గాను రైతులకు కౌలుకు గత ఏడాది రూ2.83 లక్షలు వేలంపాట పాడగా ఈ ఏడాది రూ 3.10 లక్షలకు వేలం పాట పాడారన్నారు. ఇందుకు సంబంధించి రూ 27,000 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ వేలంపాటలు దేవాలయ సిబ్బంది గ్రామ రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## సజావుగా పదవ తరగతి సప్లిమెంటరీ

# పరీక్షలు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అనంతపురం :** సజావుగా పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని మారుతి నగర్ లో ఉన్న కేశవరెడ్డి స్కూల్లో జరుగుతున్న 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ నుంచి 28వ తేదీ వరకు నిర్వహించే 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జిల్లాలో 42 చోట్ల నిర్వహించడం జరుగుతోందని, ఈ పరీక్షలకు 11,124 మంది విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని ఆదేశించారు. అన్ని కేంద్రాల్లోనూ మెడికల్ క్యాంప్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలో అన్ని వసతులు ఉన్నాయా అని జిల్లా కలెక్టర్ అధికారులతో ఆరా తీసి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ప్రసాద్ బాబు, స్థానిక తహసిల్దార్ హరికుమార్, తదితరులు పాల్గొన్నారు.



# బూర్గంపాడులో కలెక్టర్ సుడిగాలి పర్యటన

**సీహెచ్ సీ అధికారులు, సిబ్బందిపై మండిపడ్డ జిల్లా కలెక్టర్....రూ.2.70కోట్లతో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు : జిల్లా కలెక్టర్**

**గురుకుల సమస్యలపై స్పందించిన కలెక్టర్**

**బూర్గంపాడు మే 20 సూర్య న్యూస్ :** బూర్గంపాడులో మంగళవారం నాడు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పర్యటించారు. ఈ క్రమంలో ముందుగా స్థానిక సీహెచ్ సీలో మెరుగైన సేవలు అందించాలని లేనిపక్షంలో అందరిని ఇక్కడి నుండి ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తానని, జీతం కోసం కాదు ప్రజలకు సేవ చేయడానికి పనిచేయడంటూ సీహెచ్ సీ డాక్టర్లు, సిబ్బందిని హెచ్చరించారు. బూర్గంపాడు మండల కేంద్రంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది పట్ల ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు. విధుల పట్ల ఆలస్యత కనబరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం వ్యవధిలోపు తీరు మారకపోతే చర్యలు తప్పవంటూ హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సారపాక పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన అలవాల కౌసల్య తన భూమిలో కొందరు అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న విషయంపై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. డాక్యుమెంట్స్ ప్రకారం న్యాయం చేయాలంటూ... అధికారులను కోరుతున్నప్పటికీ సమస్య పరిష్కారం కావడంలేదని కలెక్టర్ ను వేడుకున్నారు. అక్రమ కట్టడాలపై నోటీసులు ఇచ్చేందుకు వచ్చిన పంచాయతీ సిబ్బందిపై ఆక్రమణదారులు దురుసుగా ప్రవర్తిస్తున్నట్టు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా పంచాయితీ, రెవెన్యూ, పోలీసు అధికారులను విచారణకు ఆదేశిస్తామని కలెక్టర్ తెలిపారు.

**గురుకుల సమస్యలపై స్పందించిన కలెక్టర్...** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల తెలంగాణ గురుకుల పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పరిశీలించారు. ప్రధానంగా మంచినీటితో పాటు పలు సమస్యలను గుర్తించి వాటి పరిష్కార దిశగా సంబంధిత శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. గురుకుల చుట్టు ప్రక్కల మునగ మొక్కలతో పాటు పలు మొక్కలు నాటాలని ఆదేశించారు. ఇంకుడు గుంతలను పరిశీలించి ఇంకా మరిన్ని ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు. సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసి, ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టి విద్యార్థులకు భద్రత పెంచాలని సూచించారు. పలు నిర్మాణాల కట్టాడాలు చేయాలని పాఠశాలల ప్రారంభ సమయానికి పనులు పూర్తి కావాలని ఐటీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, వారి సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



